నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హనుమకొండ
ఆదివారం | డిసెంబర్ 15, 2024 | www.navatelangana.com

ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందిస్తాం



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యాబోధన, నాణ్యతపరమైన భోజన సదుపాయాలను కల్పిస్తుందని హనుమకొండ జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ సత్యశారద అన్నారు. శనివారం మండల కేంద్రంలోని టీఎస్ఆర్ జెసి(బాలికల)కళాశాలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బాలికల హాస్టల్ గదులను, పాఠశాలను, భోజనశాల, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వసతి గహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు గత 16 ఏళ్ళుగా పెరగకుండా ఉన్న కాస్మెటిక్ చార్జీలను 200శాతం పైగా పెంచడం జరిగిందన్నారు. అన్ని వసతి గృహాలు, గురుకుల విద్య సంస్థలలో ని విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను, అలాగే పేద సామాజిక ఆర్థిక నేపథ్యాల విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ప్రత్యేక దృష్టిని సారించిందాన్నారు. ప్రపంచ స్థాయి విద్యా, పాఠ్యేతర మౌలిక సదుపాయాలను అందించడంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివద్ధికై నిబద్ధతను చూపించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన అనంతరం మండలంలోని 65,66వ డివిజన్ లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

ఈ కార్యక్రమాల్లో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఎఓ అనురాధ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, కనపర్తి కిరణ్, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి

నవతెలంగాణ దామెర

అప్పులభారం అధికం కావడంతో తీర్చేమార్గం లేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న కౌలు రైతు మన్నెం అనంతరెడ్డి మృతిచెందినట్లు ఎస్ఐ కొంకఅశోక్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఓగులాపూర్‌కు చెందిన మన్నెం అనంతరెడ్డి (65) 5ఎకరాల భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుండేవాడు. వ్యవసాయానికి, కుటుంబ అవసరాల నిమిత్తం రూ.4 లక్షల అప్పులు చేశారు. పంట దిగుబడి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో తీవ్రమనస్థాపంతో ఈనెల 6న పురుగుల మందు సేవించగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతుడి సతీమణి మన్నెం రాధ ఫిర్యాదు మేరకు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉరి వేసుకుని ఆత్మహత్య

నవతెలంగాణ-దామెర

ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన దామెరలో జరిగినది. వివరాల్లోకి వెళితే దామెరకు చెందిన మాదారపు కిరణ్ (42) కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగించేవాడు. గత ఎనిమిదేళ్లుగా భార్య కాపురానికి రాకపోవడంతో ఒంటరితనంతో తీవ్ర మనస్థాపానికి గురై ఈనెల 13న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతిచెందాడు. మృతుడి తండ్రి మాదారపు బుగులయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు దామెర ఎస్ఐ కొంక అశోక్ తెలిపారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు పాటుపడాలి

- చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు పేరెంట్స్ కమిటీ, ఆధ్వ ర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించిన కొత్త మెను ప్రారంభిం చారు. ముఖ్యఅతిథిగా చీఫ్ ప్లానింగ్ అధికారి సత్యనారాయణరెడ్డి, తహసి ల్దార్ జగత్‌సింగ్, ప్రిన్సిపాల్ హేమలతలు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదవాలని, లక్ష్యసాధన కోసం ప్రతిఒక్కరు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సాతురి కిష్టయ్య, వైస్ చైర్మన్ రవీందర్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-దామెర

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్లలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్యఆరోగ్య శిబిరం ఏర్పాటుచేసి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు జె.కిషన్‌రావు, మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది ఉపేందర్, శ్రీకాంత్, నర్సింహా చారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని హామీలు గుప్పించి అధికారం చేపట్టాక ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని, దమ్ముంటే ధర్మ సమాజ పార్టీ ప్రకటించిన ఐదు గ్యారెంటీలను అమలు చేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు డీఎస్‌పీ మండల అధ్యక్షుడు మల్యాల అమరేందర్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం రెండో రోజు కొనసాగగా బీఆర్ఎస్వి నాయకులు కొమ్ముల శివ, అరికిళ్ల వెంకటకష్ణ, మాజీ సర్పంచ్ అరికిళ్ల వీరయ్య శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఉచిత విద్య, వైద్యం, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఒకఎకరం వ్యవసాయ భూమి, నిరుపేదలకు ఉపాధి అవకా శాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సలీం పాషా, మధు, చిరంజీవి, నాగరాజ్, కరీం పాల్గొన్నారు.

నగల వ్యాపారంలో ముకుంద జ్యువెలరీ ముందడుగు

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- ఫ్యాక్టరీ అవుట్లేతో ఆకర్షించే నగలు : ఎండి నరసింహారెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మారుతున్న కాలానికి అనుగుణంగా హైదరాబాద్ నగరం తర్వాత వాణిజ్య వ్యాపారాలకు హనుమకొండ నగరం వేదికగా నిలవడం చాలాసంతోషంగా ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ చౌరస్తలో నూతనంగా ఏర్పటు చేసిన ముంకుందా జ్యువెలరీ షోరూంను ఆయన సతీమణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వరంగల్ నగరం ఎంతో వెనుకబడిపోయిందని అభివృద్ధికి నోచుకోలేక వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు ఆశించే విధంగా లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి నగర అభివద్ధికి తోడ్పాటునందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టికృషితోనే ఎంతో అభివృద్ధి చేశామని దానికి అనుగుణంగా వాణిజ్య నగరంగా ముందుకెళ్తుందన్నారు. ముంకుందా జూవెలరీ హనుమకొండలో నెలకొల్పడం ఇందుకు నిదర్శనంగా భావిస్తున్నామ న్నారు. ముంకుందా జూవెలరీ ఎండి నరసింహారెడ్డి మాట్లాడుతూ హైదరా బాద్ లో ఖమ్మం జిల్లాలో ప్రారంభించి బంగారు ఆభరణాల నాణ్యతను వివిధ రకాల డిజైన్లతో కస్టమర్లను ఆకట్టుకునే విధంగా రూపొందించి అతితక్కువ కాలంలో ప్రజల ఆదరాభిమానాలు పొందామని తెలిపారు. దీని ప్రతిఫలమే నేడు మొట్టమొదటిసారి హనుమకొండ నగరంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు భాస్కర్ రెడ్డి, నిఖితా రెడ్డి, స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు

పారిశుధ్య కార్మికులకు చలికోట్లు పంపిణీ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



జీడబ్ల్యుఎంసీ కాజీపేట సర్కిల్ పరిధిలోని 62వ డివిజన్ మున్సిపల్ కార్యాలయంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పారిశుధ్య కార్మికులకు స్వెటర్లు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాల కోసం ప్రతిరోజు నిరంతరంబాధ్యతాయుతంగా శ్రమిస్తూ విధులను నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను అభినందించారు. చలికాలం సందర్భంగా ఉదయాన్నే 04:00 గంటలకు లేచి డ్యూటీకి వెళుతూ చలికి ఇబ్బంది పడుతున్న క్రమంలో కార్మికులకు మున్సిపాలిటీ తరపున స్వెటర్లు అందించానని, కార్మికులకు అందవలసిన సీజనల్ కిట్లు కూడా సకాలంలో అందేలా అధికారులతో మాట్లాడతానన్నారు. కార్మికులకు నావంతు సహాయ సహకారాలు కూడా ఎప్పటికీ ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్.వెంకన్న , బొంద్యాల్, కరుణాకర్, రామ్, శీను, జవాన్లు సుశీల్, వర్ధన్, సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడిగా ... ప్రజలు అభిమానించేలా ..



- సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా మహాసభల్లో
- దిశా, నిర్దేశం చేసిన 'తమ్మినేని వీరభద్రం'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పార్టీకి నాయకుడిగా వుండడం తేలిక, ప్రజలకు నాయకుడిగా వుండాలని, ప్రజలు అభిమానించే నాయకుడిగా వుండాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శనివారం హసన్‌పర్తి శుభమస్తు గార్డెన్‌లో సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా రెండవ మహాసభల్లో భాగంగా జరిగిన బహిరంగసభకు జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ప్రజలు ప్రేమించేలా, ప్రజలు అభిమా నించేలా అటువంటి లక్షణాలు పుణికిపుచ్చుకోవాలని పార్టీ నాయకులకు ఉద్బోధిం చారు. భూపోరాటంలో జరిగిన లోటుపాట్లను ఈ మహాసభల్లో చర్చించి సరిదిద్దుకోవాలన్నారు. గతమూడేళ్లలో పార్టీ నాయకత్వంలో జరిగిన పోరాటాలను సమీక్షించుకొని జరిగినలోపాలు,సాధించిన ఫలితాలను నిర్ధారించుకొని రాబోయే మూడేళ్లలో చేయాల్సిన పోరాటాలపై నిర్ణయాలు తీసుకోవాలన్నారు. హన్మకొండ నగరంలో జరిగిన భూపోరాటం అత్యంత కీలకమైనదన్నారు. ఈ పోరాటంలో నిర్బంధాన్ని ఎదుర్కోవడంలో మీరంతా మొక్కవోని ధైర్యాన్ని ప్రదర్శించారని అభినందిస్తూ రాష్ట్ర పార్టీ మద్దతు ఎప్పుడూ వుంటుందన్నారు. ఈ పోరాటం ముగియలేదని, ఈ పోరాటం రాష్ట్రప్రభుత్వం పట్టాలు ఇచ్చే వరకు కొనసాగుతుందన్నారు. పట్టాలు సాధించడం, విద్యుత్ సౌకర్యం కల్పించేలా పోరాటాలు ముందుకు సాగాలన్నారు.

ఎర్రజెండా నాయకత్వమే సమస్యలకు పరిష్కారం : పోతినేని

ఎర్రజెండా నాయకత్వమే సమస్యలను పరిష్కరిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు తెలిపారు. కేంద్రంలో మోదీ మతోన్మాద విధానాలతో ప్రజలు విసిగిపోతున్నారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నా మణిపూర్‌లో రెండు తెగల మధ్య ఘర్షణను పరిష్కరించడంలో మోదీ విఫలమయ్యారన్నారు. మణిపూర్‌లోమారణకాండ కొనసాగుతుందన్నారు. రక్షణ కోసం మహిళలు పోలీసులను ఆశ్రయించినా రక్షణ కరువైందని, దాడులు కొనసాగుతున్నాయన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై 11నెలల తరువాత స్పందించి కేసు నమోదు చేయడాన్నిబట్టి కేంద్రం, మణిపూర్ రాష్ట్రాల్లో మహిళల రక్షణ పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చన్నారు. 7

5 ఏండ్ల స్వాతంత్ర్య దినోత్సవం నాటికి దేశంలో ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు వుండేలా చేస్తామని ప్రకటించిన మోదీ నేటికీ చేయలేకపోయారన్నారు. పదేండ్లు అధికారంలో వున్నా మోదీ చేసిన ప్రకటనలు అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. బీజెపి, కాంగ్రెస్ రెండూ అవలంభించే విధానాలు ఒకటేనన్నారు. రాబోయే మూడేళ్లలో పార్టీ చేయాల్సిన పోరాటాలు, జిల్లా సమగ్రాభివృద్ధిపై నిర్మాణాత్మకమైన నిర్ణయాలు తీసుకొని వామపక్ష ఉద్యమాన్ని విస్తరింపచేయడానికి మీరంతా కృషి చేస్తారని ఆశిస్తున్నానన్నారు. సభాధ్యక్షత వహించిన జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ గత మూడేళ్లలో నగరంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలని పెద్ద ఎత్తున పోరాటం చేసిందన్నారు. నగరంలో అద్దెలు చెల్లించలేని పేదలను సమీకించి భూపోరాటం చేసి పేదలకు అండగా పార్టీ నిలిచిందన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి కోచ్ ఫ్యాక్టరీతోపాటు ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సభలో కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, ఎం. చుక్కయ్య, జి. ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, రాగుల రమేష్, గుమ్మడికాయల రాములు, డి. తిరుపతి, దీప, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి పిట్టలరవి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) భారీ ప్రదర్శన, ర్యాలీ

హసన్‌పర్తి : సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా 2వ మహాసభల్లో తొలిరోజు శనివారం మధ్యాహ్నం హసన్‌పర్తి బస్టాండ్ నుండి బహిరంగ సభ స్థలం శుభమస్తు గార్డెన్స్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు.









జాతీయ లోక్ అదాలత్‌లో పలు కేసులు పరిష్కారం

నవతెలంగాణ-నయీంనగర్

దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ- వరంగల్ చైర్మన్స్ బివి.నిర్మలాగీతాంబ, బి.అపర్ణాదేవి శనివారం న్యాయ సేవా సదనం భవనంలో జాతీయ లోక్ అదాలత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి?నిర్మలా గీతాంబ మాట్లాడుతూ రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు హాజరయి కేసును పరిష్కరించుకోవాలని తెలియజేశారు. కోర్టు చుట్టూ పలుమార్లు తిరగవలసిన పనిలేకుండా సుహద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్‌అదాలత్‌ను వినియోగించుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణాదేవి మాట్లాడుతూ స్నేహపూరిత వాతావరణంలో ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొంది రాజీపడాలని కక్షిదారులకు సూచించారు. ఈ జాతీయలోక్ అదాలత్‌లో 2017లో విడిపోయి, విడివిడిగా ఉంటున్న వైవాహిక జంటను వరంగల్ మీడియేషన్ సెంటర్ ద్వారా నాలుగు దఫాలుగా కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి, తిరిగి వారి వైవాహికజీవితం కలిసి కొనసాగేలా నచ్చజెప్పి ఒక్కటిగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వధూవరులు సంతోషంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముందు దండలు మార్చుకొని స్వీట్లు తినిపించుకోవడం జరిగింది.

ఈ జాతీయ లోక్ అదాలత్‌లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా-8 బెంచీలను ఏర్పాటు చేసి 4160 పెండింగ్ కేసులను పరిష్కరించడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ కేసులను పరిష్కరించుటకు జిల్లా వ్యాప్తంగా వరంగల్ జిల్లాలో-8, నర్సంపేట-1 బెంచీలను, హన్మకొండ జిల్లాలో- 7, పర్కాలలో- 1 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లాలో -8, హన్మకొండ జిల్లాలో-8 బెంచీలను ఏర్పాటు చేసామని తెలిపారు.

జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపిజివిబి ఆధ్వర్యంలో 700 మంది కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లను అందించడం జరిగింది. ఈ జాతీయ లోక్‌అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఇరువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఈ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు జి.ప్రేమలత, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి, ఈస్ట్‌జోన్ డిసిపి పి.రవీందర్‌రావు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, వరంగల్ చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్. సురేష్, హనుమకొండ జిల్లా ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీకాంత్ , ఇతర న్యాయ వాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

నిరుపేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-ధర్మసాగర్

బడుగు బలహీన వర్గాల ని రుపేదల అభ్యున్నతి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీ హరి అన్నారు. శనివారం మండ లంలోని కరుణాపురం బీసీ గు రుకుల పాఠశాల (బాలికలు), జఫర్‌గడ్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల (బాలికలు)లో ఏర్పాటు చేసిన మెనూలాంచింగ్ కార్యక్రమానికి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పేద మ ధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్య మని డైట్‌చార్జీలు 40శాతం పెంచడం చాలాసంతోషంగా ఉందన్నారు. రా ష్ట్రంలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు గురుకులాల ద్వారా నాణ్యమైన వి ద్యను అందించడంతో పాటు వారికీ పోషకవిలువలతో కూడినఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థులకు డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచారాని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు వి ద్యార్థులను తమస్వంత బిడ్డలుగా భావించాలని, వ్యక్తిగతంగా వారి బాగో గులు చూసుకోవాలన్నారు. ఇకపై ఏ తల్లీ కూడా గురుకులాల్లో చదివే తన బిడ్డ తిండివిషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంత రం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, విద్యా శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజా వాణి రద్దు

నవతెలంగాణ-సుబేదారి

ఈనెల 16న సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు హనుమకొండ జిల్లా ఇంఛార్జి కలెక్టర్ డాక్టర్ సత్యశారద శనివారం తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని గ్రూప్-2 పరీక్షలు జరుగుతున్నందున రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

విద్యతోనే సమస్తం సాధ్యం : ఎమ్మెల్యే కడియం శ్రీహరి





నవతెలంగాణ-ధర్మసాగర్

విద్యుత్‌తోనే సమస్తం సాధ్యపడుతుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని పెద్దపెండ్యాల ఢిల్లీపబ్లిక్ స్కూల్ వరంగల్ 11వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి చదువుతోపాటు నైపుణ్యం కూడా ఉండాలని అప్పుడే ఏరంగంలోనైనా రాణించగలుగుతారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెరుగైన విద్య అందించాలని 10ఏళ్లక్రితం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించి, విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో మంచినైపుణ్యం కలిగిన విద్యనందిస్తూ ముందుకు సాగుతున్నందుకు యజమాన్యాన్ని అభినందించారు. ప్రాథమిక విద్య సక్రమంగా అందించగలిగితే విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించవచ్చని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని అంతరాయాల వల్ల దేశంలో విద్యపరంగా అసమానతలు ఏర్పడడంతో అందరికీ ఒకేరకమైన విద్య అందడం లేదని వెల్లడించారు. దీనిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించాలని ఆయన కోరారు. ప్రతి సమస్యకు దాన్ని ఎదుర్కొనే శక్తి కేవలంవిద్యతోనే పరిష్కారం లభిస్తుందని అన్నారు. భవితరాలు ప్రపంచంతో పోటీ పడాలంటే ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం విద్యార్థులు పాఠ శాల యజమాన్యం ఉపాధ్యాయులు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ గోపాల్ రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రాజీరెడ్డి, వైస్‌చైర్మన్ రవి కిరణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-శాయంపేట



ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సరఫరా చేసే బియ్యాన్ని కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించడానికి నిల్వ చేయగా పక్కా సమాచారం మేరకు బియ్యాన్ని పట్టుకొని సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన నర్రావుల అంకుష్ గ్రామ గ్రామాన తిరుగుతూ గ్రామ ప్రజల నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయగా 5క్వింటాళ్ల బియ్యాన్ని మైలారం గ్రామ శివారులోని వాటర్ ట్యాంక్ వద్ద నిల్వ చేయగా పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకుని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి అంకుస్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు. ఈ దాడుల్లో హెచ్‌సీ వెంకట్రామ్‌నాయక్, పిసి నాగరాజు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, భోజనం ప్రభుత్వం లక్ష్యం : నాయిని

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన, నాణ్యమైన భోజన సదుపాయాలను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు .శనివారం సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగాకాజీపేట 63వ డివిజన్ బీసీబాలుర వసతిగృహం, హంటర్ రోడ్డులోని మైనారిటీ బాలికల వసతి గృహాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలలో పెంచిన 40శాతం ఛార్జిలను అమలును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆశ్రమ పాఠశాలను, భోజనశాల, తరగతిగదులను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు గత 16 ఏళ్లుగా ఉన్నటువంటి కాస్మెటిక్ చార్జీలను 200శాతం పైగా పెంచడం జరిగిందన్నారు. అన్ని వసతి గహాలు , గురుకుల విద్య సంస్థల్లోని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను అలాగే ఆర్థిక, పేద, సామాజిక నేపథ్యాల విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చాలాప్రత్యేక దష్టిని సారించిందన్నారు. ప్రపంచ స్థాయి విద్య, మౌలిక సదుపాయాలను అందించడంలో యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివృద్ధికై నిబద్ధతను చూపించడం జరిగిందన్నారు. అనంతరం మైనార్టీ విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-ధర్మసాగర్



కరుణాపురంలోని క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో రెవరెండ్ సంగాల పాల్సన్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీక్రిస్మస్ వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి వ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



సివిల్ సప్లై గోధుమలను తరలించవద్దు
సివిల్ సప్లై డీఎంకు వినతి పత్రం

నవతెలంగాణ -నర్సంపేట

నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లోని సివిల్ సప్లై గోధుమలను తరలించవద్దని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ , ఎఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్‌లు డిమాండ్ చేశారు. శనివారం సివిల్ సప్లై జిల్లా డీఎం సంధ్యారాణికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లై గోదాంపై మార్కెట్ యార్డులో హమాలి, చీపురు, కూలి లాంటి సుమారు 300 మంది కార్మికులకు జీవనోపాధి దొరుకుతుందన్నారు. ఇక్కడి నుంచి తరలించడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే కార్మికుల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్లాస్టిక్ సంచులను నిషేధించి 40 కేజీల గన్నీ సంచులను సరఫరా చేయాలని, దీనికి భిన్నంగా రైస్ మిల్లులలో 60 కిలోల నుండి 80 కిలోల బరువు కలిగిన ప్లాస్టిక్ సంచుల్లో తీసుకొస్తున్నారని అవి మోయలేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేసి యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్, హమాలి ముఠా పెద్దమనుషులు గాండ్ల రాములు, ఎడ్ల నాగులు, యారా చంద్రమౌళి, రమేష్, ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌లలో సహపంక్తి భోజనం..
కొత్త మెనూపై విద్యార్థులకు అవగాహన





నవతెలంగాణ-వర్ధన్నపేట

వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వర్ధన్నపేట మండలంలో పలు హాస్టల్‌లలో అధికారులు కొత్త మెనూపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా హాస్టల్‌లలో 40 శాతం మెనూ పెంచడంతో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి సహపంక్తి భోజనం చేయాలనే ఆదేశాల మేరకు వర్ధన్నపేటలో పలు హాస్టల్‌లలో పలువురు అధికారులు హాస్టల్‌లను సందర్శించారు. నాణ్యమైన భోజనంతోపాటు కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు సూచనలు అందించారు. వర్ధన్నపేట మైనారిటీ బాయ్స్ పాఠశాలలో తహసిల్దార్ విజయ సాగర్ తో పాటు వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తిలు పాల్గొని విద్యార్థుల తో కలసి సహపంక్తి భోజనం చేశారు, వర్ధన్నపేట ఎస్సీ బాలికల హాస్టల్‌లో వర్ధన్నపేట డిప్యూటీ తహసీల్దార్ వినయేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కమిషనర్ సుధీర్ కుమార్‌లు పాల్గొన్నారు. ఎస్టీ బాయ్స్, బాలికల హాస్టల్స్‌లలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ చైర్‌పర్సన్ అంగోతు అరుణ, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఆసీఫ్‌లు పలువురు పాల్గొని మెనూపై అవగాహన కల్పించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారులు కె.సుకన్య, లక్ష్మీ ప్రసన్న, ఆయా హాస్టల్ వార్డెన్‌లు ప్రిన్సిపాల్‌తో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం



నవతెలంగాణ- నెక్కొండ

విద్యార్థులు, విద్యార్థినిలు వసతి గృహాలలో ఉంటూ విద్యాబోధన చేస్తున్న విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఏకరీతి ఆహార ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని మండల ప్రత్యేక అధికారి అనురాధ అన్నారు. నెక్కొండ మండలంలోని ఎస్టీ పోస్ట్ మెట్రిక్ బాలుర, బాలికల, ప్రీమెట్రిక్ బాలుర వసతి గృహాలలో శనివారం ఏకరీతి ఆహార ప్రణాళిక కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించి సమావేశాల్లో మాట్లాడారు. పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహంలో తహసిల్దార్ రాజకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అనురాధ, బాలికల వసతి గృహంలో ఆర్ఐ నరేందర్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ వెంకటరమణారెడ్డి, ప్రీ మెట్రిక్ బాలుర వసతి గహంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శ్రీధర్ సుమన్ హాజరై విద్యార్థులతో ఏకరీతి ఆహార ప్రణాళిక అమలుపై చెప్పారు. ప్రభుత్వం విద్యార్థులకు రుచికరమైన భోజనంతోపాటు పౌష్టికాహహారం అందించే లక్ష్యంగా డైట్ చార్జీలను పెంచి విద్యార్థులకు టిఫిన్, భోజనాలతో పాటు మాంసాహార కృతులను అందిస్తుందన్నారు. ఈకార్యక్రమాల్లో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు సదానందం, మహమూద్, హాస్టల్ వార్డెన్లు కుమారస్వామి, విజయలక్ష్మి రవీందర్, పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి
డీఆర్వో విజయలక్ష్మి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఎం.విజయలక్ష్మి సూచించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం తహసీల్దార్ టి. వెంకటస్వామితో కలిసి విద్యార్థుల స్టాండర్డ్ మెనూను ఆవిష్కరించారు. తొలుత ఆమె పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఎగ్జిబిట్స్ స్టాల్స్‌ను ఆమె తిలకించి అభినందించారు. కాగా ఎస్టీ బాలుర వసతి గృహం లో జడ్పీ సీఈవో రాంరెడ్డి, జమాల్‌పురంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, కాలేజీలో జిల్లా ప్రోహిబీషన్ అండ్ ఎక్సైజ్ అధికారి డి. అరుణ్ కుమార్, ఎస్సీ బాయ్స్ హాస్టళ్లలో మండల ప్రత్యేక అధికారి మాటేటి నీరజ, బీసీ బాయ్స్ హాస్టల్‌లో టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ నరేందర్ రెడ్డి ఆయా స్కూల్స్‌లలో స్టాండర్డ్ మెనూలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్‌లు శైలజారాణి, అపర్ణ, ఆయా వసతి గృహాల అధికారులు రవికుమార్, హరిసింగ్, వీరన్న ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నాకు మధుసూదనాచారి మద్దతు

నవతెలంగాణ-సంగెం



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు గత ఐదు రోజులుగా హనుమకొండలోని ఏకశిలా పార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా శిబిరాన్ని శాసనమండలి ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి శనివారం సందర్శించి తన మద్దతును ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 19325 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా రెగ్యులరైజ్ చేసి, పే స్కేల్ అమలు చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం మాటలతో కోటలు కడుతుంది కాని, చేతలలో చూపించడం లేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండీ.షఫీ, దొనికెల శ్రీధర్‌గౌడ్, శిక్ష ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించేందుకే కామన్ డైట్ అమలు..

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకే కామన్ డైట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు న్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నా రు. శనివారం వరంగల్ నగరంలోని ఉర్సు ప్రాంతంలో గల మహాత్మా జ్యోతిభా పూలే బాలికల ఆశ్ర మ పాఠశాలలో నిర్వహించిన కామన్ డైట్ కార్య క్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. పాఠశాలలో ఉపా ధ్యాయులతో కలియతిరిగి అన్ని తరగతులను పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నూతన కామన్ డైట్ మెనూ, హ్యాండ్ బుక్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.



అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదివి భారత పౌరులుగా ఎదగాలని తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ. 950 నుంచి రూ. 1330లకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ. 1100 నుంచి రూ. 1540లకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ. 2100లకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు రూ.55 నుంచి రూ. 175 ల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు రూ.75 నుంచి రూ. 275 లకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి రూ. 150 ల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురకు రూ. 62 నుంచి రూ. 200 లకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టడం జరిగిందని, నాణ్యత కూడిన వస్తువులు సరకులు మాత్రమే పంపిణీ జరగాలని, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్ప వని కలెక్టర్ తెలిపారు. పాఠశాలతో పాటు పరిస రాలు పరిశుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ పాటించాలని సూచించారు. రోజువారి భోజ నం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. ఈకార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, తహసీల్దార్ నాగేశ్వ రరావు, ప్రిన్సిపల్ అంజిరెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

విద్యా వైద్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత..



మహాత్మ గాంధీ బాయి పూలే గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-నర్సంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధన్యతనిస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పాకాల రోడ్డులోని మహాత్మ జ్యోతి బాయి పూలే (బాలికల) గురుకులంలో నిర్వహించిన విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ప్రభుత్వం ఇటివల 40 శాతం మెస్ చార్జీలు పెంచిందన్నారు. త్వరలోనే గురుకులాలకు శాశ్వత భవనాలను నిర్మించి మౌళిక సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సీ స్కూల్‌కు శంకుస్థాపన చేయబోతున్నామన్నారు. తదిపరి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈసందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగ, స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మీ, తహసిల్దార్ రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్‌లు శీలం రాంబాబు, బత్తిని రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ గురుకులంలో..

కామన్ మెనూ డైట్ అమలు కార్యక్రమం నిర్వహించారు . స్పెషల్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారి కె.కల్పనలు హాజరు కాగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత్ సాగర్ అధ్యక్షతన నూతనంగా ఏర్పాటు అయిన మెనూ పట్టికను విద్యార్థులకు, తల్లితండ్రులు వివరించారు. ప్రభుత్వం పౌష్టికాహారం అందించడానికి మెనూ చార్జీలు పెంచిందని, సక్రమంగా అమలు చేయాలని డీపీవో సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలి

ఎమ్మెల్యే రేవూరి
కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-సంగెం

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని బిక్కోజి నాయక్ తండా గ్రామానికి చెందిన 70 మంది బీఆర్ఎస్ నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి



పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోనికి స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. పాత, కొత్త అనే తేడా లేకుండా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి అంజన్ రావు, నరసింహనాయక్, లక్ష్మణ్‌నాయక్‌లు పాల్గొ న్నారు.

విద్యార్థుల కోసం పోషకాహారం నిత్యావసర సామాగ్రి ధరలు పెంపు..

కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి

నవతెలంగాణ-సంగెం

వసతి గృహాలల్లో ఉండే విద్యార్థుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం వారికి చెల్లించే పోషకాహార, నిత్యావసర వస్తువుల చార్జీల ధరలను పెంచుతున్నట్లు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహంలో ఈకార్య క్రమాన్ని ఆయన ప్రారంభించి వసతి గృహాన్ని పరిశీలించారు. ఆవరణంలోని వంటగది, బాత్ రూములు, పిల్లల కోసం చేస్తున్న వంటలను పరిశీ లించారు. విద్యార్థులకు వడ్డించనున్న అన్నం, కూరలను నాణ్యత లోపం లేకుండా చూసుకోవాలని, ఆహార పదార్థాల్లో నాణ్యత లోటు ఉంటే చర్యలు తప్పవన్నారు. పిల్లలు, వారి తల్లి తండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు మెస్ చార్జీలను పెంచి నాణ్యమైన భోజనంతో పాటు, విద్యను అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో గ్రీన్ ఛానల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లిస్తామన్నారు. విద్యార్థులకు బట్టలు, పుస్తకాలు అన్ని రకమైన కిట్లు అందిస్తున్నామని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో మెరుగైన సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈకార్య క్రమంలో తహసిల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ



రవీందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, అధికార ప్రతినిధి జనగాం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లీ రమేష్, నాయకులు మేకల అనిల్, మడత కేశవులు, జిల్లా నాయకులు రాయపురం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ విద్యార్థుల ఉద్యోగ శిక్షణను పరిశీలించిన డీఐఈవో

నవతెలంగాణ - నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీవికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆన్ జాబ్ ట్రైనింగ్ (ఉద్యోగ శిక్షణ)లో భాగంగా గ్రూపుల్లోని శిక్షణ పొందుతున్న విద్యార్థుల పనితీరును జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీధర్ సుమన్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా మండల కేంద్రంలోని ఉపేందర్ హాస్పటల్, లావణ్య ప్రాథమిక చికిత్సాలయం, రోహిణి నర్సింగ్ హోం అమ్మ ఆస్పత్రి లను సందర్శించి శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా డీఐఈవో మాట్లా డుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, వ్యాధుల వ్యాప్తి, నివారణ, రోగ నిర్ధారణ పరీక్షలు, ఆరోగ్యంపై సంరక్షణ కూడ ప్రాధాన్యత పెరుగుతుందన్నారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగానికి ప్రాధాన్యతనిస్తున్నాయని, గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి ఆస్పత్రుల వరకు సిబ్బంది కొరత ఉండడంతో నియమకాలు చేపడుతుందన్నారు. వృత్తి విద్య కోర్సులతో తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతోనే వైద్య శాఖలో ఉపాధి పొంది స్థిర పడుతున్నారన్నారు. శిక్షణ సమయంలో రాణిస్తూ విద్యార్థులు తమ వృత్తి నైపుణ్యం పెంచుకోవడానికి కృషి చేయాలని, ఆసుపత్రిలో వైద్య సేవలు, రోగుల కోసం తీసుకున్న జాగ్రత్తలను ప్రతిరోజు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు రక్తం సేకరించే విధానం, రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, టీకాలు ఇచ్చే విధానం, రోగికి గ్లూకోస్ పెట్టే విధానం, అత్యవసర సమయంలో రోగికి చేయ వలసిన ప్రథమ చికిత్సా గురించి విద్యార్థులు డీఐఈఓకు వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రెంటాల ఆనందరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్‌రెడ్డి, వైద్యులు డాక్టర్ పార్థు, జీవి రమణారెడ్డి, రమేష్, అశోక్, కళాశాల అధ్యాపకులు బానోతు రాము, అశోక్, నజీమా, హరి భూషణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి


మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన మండల సీనియర్ జర్నలిస్ట్ బొమ్మెర యాదగిరి- అలివేలు దంపతుల కుమార్తె తేజశ్రీ- సిద్ధార్థ్ వివాహాన్ని కిష్టాపురం క్రాస్ వీఆర్ గార్డెన్‌లో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. తదుపరి వివాహానికి వచ్చిన ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడారు. ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ఇల్లంద మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్,



రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, నర్సిరెడ్డి, మేకల కుమార్, అశోక్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, వనజ రాణి, కొటేశ్వర్, ఉస్మాన్, లేతాకుల యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని పీఈటి వీరన్న మృతి
ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని సైనిక్ స్కూల్‌లో పార్ట్ టైమ్ పీఈటీగా విధులు నిర్వహిస్తున్న గుగులోతు వీరన్న (47) వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృతి చెందినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. వారు అందించిన వివరాల ప్రకారం శనివారం ఆదిలాబాద్‌లో జరిగే చెకుముకి పోటీలలో పాల్గొనేందుకు పాఠశాల నుండి ఎంపికైన ముగ్గురు విద్యార్థులను తీసుకొని వీరన్న బయలుదేరారు. వరంగల్ రైల్వేస్టేషన్‌కు చేరుకొని ట్రైన్ కోసం ఎదురుచూస్తుండగా వీరన్న మూత్ర విసర్జన నిమిత్తం ఫ్లాట్ ఫామ్ చివరకు వెళ్ళాడు. ఇదే తరుణంలో తిరుపతి నుంచి ఆదిలాబాద్ కు వెళ్లే కృష్ణ ఎక్స్‌ప్రెస్ పట్టాల మీదికి వస్తున్న క్రమంలో వీరన్న ఫ్లాట్ ఫామ్ దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందారు. గమనించిన విద్యార్థులు వెంటనే సైనిక్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌కి సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని ఎంజిఎంకు తరలించారు. మృతుడు మహబూబాబాద్ జిల్లా కురవి వాస్తవ్యులు. మృతునికి భార్య ముగ్గురు అమ్మాయిలతో పాటు ఒక అబ్బాయి ఉన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బంధువులు, స్థానికులు కోరారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

నవతెలంగాణ - పర్వతగిరి



మండలం లోని అన్నారం షరీఫ్ పరిధి లోని పెద్దతండాకు చెందిన భూక్య గమ్మి (55) అనుమానాస్పద స్థితిలో శనివారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతి చెందిన గమ్మి కూల్ డ్రింక్ తాగిందని అందులో ఎవరో కావాలని విషం కలిపారని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసమే ప్రజా ప్రభుత్వం కృషి
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ - పర్వతగిరి

బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసమే ప్రజా ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. అలాగే మండలం లోని ఏనుగల్లు గ్రామానికి చెందిన జక్కుల రాజమ్మ కు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తదితర సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో ఎన్నికల గ్రామ సీనియర్ నాయకులు కృష్ణ, మండల ఎస్సీ సెల్ నాయకులు జిల్లా కనకయ్య, నాయకులు కొమ్ము రమేష్, మందాడపు భూషయ్య, గడ్డం రాజు, జక్కుల నితీష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-వరంగల్

డిసెంబర్ 16 న సోమవారం వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపా లనపరమైన కార ణాల వల్ల రద్దు చేస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఒక ప్రకటనలో తెలి పారు. ఈ విషయాన్ని గమనించి జిల్లా నలుమూల ల నుండి ప్రజలు ఫిర్యా దులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్లాస్టిక్ కవర్ బ్యాగులను నివారించాలి

విద్యార్థులతో అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-గణపురం



ప్లాస్టిక్ కవర్ బ్యాగులను నివారించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని శ్రీనారాయణ హైస్కూల్ విద్యార్థులు మార్కెట్ నుండి పెట్రోల్ పంప్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ప్లాస్టిక్‌ను నివారించి మాతృ భూమిని కాపాడుకోవాలని బ్రోచర్‌లను పంపిణీ చేశారు. భూమిని కాపాడండి, మన ప్రాణాలను కాపాడండి అంటూ నినాదాలు చేశారు. ప్రజలు, దుకాణదారులు తమ దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని కోరారు. చైర్మన్ రవి, కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపల్ స్రవంతి, సిబ్బంది చారి, కార్తీక్, రాజేష్, యాకుబ్బాషా, రాజమల్లు, నర్సయ్య పాల్గొని ఘన్‌పూర్ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి నిషేధించాలని, గణపురంను ఆదర్శ గ్రామంగా మార్చాలని కోరారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోరి కాల్వపెల్లి గ్రామానికి చెందిన పిల్లి కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా, అతని దశదినకర్మకు 'ప్రస్రాటూ మేడారం' సహస్ర ఆటో యూనియన్ కోశాధికారి ఐలీ అశోక్ అధ్వర్యంలో ఆటో యూనియన్ సభ్యులు, నాయకులు శనివారం 50కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సహస్ర ఆటో యూనియన్ సీనియర్ నాయకులు కాళిదాసు, అంజి, వెంకన్న, ప్రకాష్, సురేష్, మధు, లక్ష్మణ్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షకు పటిష్టమైన బందోబస్తు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు, రేపు రెండు రోజులు పాటు జరిగే గ్రూప్-2 రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జిల్లాలో గ్రూప్-2 పరీక్షకు 17పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద, ప్రజలు గుమిగూడ వద్దని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌లో పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్‌లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకు వెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని కోరారు.





మహిళలకు ఆటల పోటీలు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

డిసెంబర్ 23న సింగరేణి డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో సింగరేణి మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా అధికార ప్రతినిధి, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి హాజరై ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు సింగరేణి డే కార్యక్రమం రోజున బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ నెల 16న ఏరియా ఆల్ మైన్స్ ఉమెన్ అండ్ జీఎం ఆఫీస్ స్టాఫ్, 17న 1000 క్వార్టర్స్ అండ్ రామప్ప కాలనీ, 18న బంగ్లాస్ ఏరియా అండ్ సింగరేణి ఏరియా హాస్పిటల్ మహిళలకు ఆటల పోటీలతోపాటు 19న అంబేద్కర్ స్టేడియంలో దీపాలంకరణ, రంగవల్లుల పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, సేవా సెక్రెటరీ లక్ష్మి, సేవా సభ్యులు పుష్పలత, అరుణ తదితరులు పాల్గొన్నారు.



ఎంజేపీ వసతి గృహం ఎదుట ఆందోళన

ప్రిన్సిపాల్ తీరుపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం

సముదాయించిన బీసీ వెల్ఫేర్ అధికారి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్‌లో నిర్వహిస్తున్న ఎంజెపి వసతి గృహంలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. ప్రిన్సిపాల్ స్వప్న నిర్లక్ష్యం వల్ల విద్యార్థులను వారి తల్లిదండ్రులతో మాట్లాడించకపోవడంతో అసహనానికి గురైన తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శైలజ అక్కడకు చేరుకొని విద్యార్థుల తల్లిదండ్రులను సముదాయించి విద్యార్థులతో మాట్లాడించారు. గాంధీనగర్‌లో ఉన్న ఎంజేపి హాస్టల్‌కు ప్రతి నెలా రెండో శనివారం విద్యార్థులను తల్లిదండ్రులు కలిసేందుకు అవకాశం కల్పించారు. అయితే దూర ప్రాంతాల నుంచి వారి పిల్లలను చూసేందుకు ఉదయం 9గంటలకు చేరుకున్న తల్లిదండ్రులను మధ్యాహ్నం అయినా కలువనివ్వకపోవడంతో తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఈ వసతి గృహంలో డైట్‌ను ప్రారంభించేందుకు మంత్రులు హాజరవుతున్న సందర్భంగా ప్రోగ్రాం ఆలస్యం కావడంతో పిన్సిపాల్ తీరుపై మండిపడ్డారు. ప్రిన్సిపల్ స్వప్న అక్కడికి చేరుకొని నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేయగా అక్కడే ఉన్న బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి శైలజ విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వచ్చి సముదాయించారు. విద్యార్థులతో మాట్లాడిస్తామని హామీ ఇచ్చి శాంతింపజేశారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు 'సన్‌వ్యాలీ' విద్యార్థి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు సన్‌వ్యాలీ హై స్కూల్ విద్యార్థి హర్షిత్‌రావు ఎంపిక అయినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ సురేష్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా డిస్టిక్ కబడ్డీ అసోసియేషన్ జూనియర్స్ బాలబాలికల క్రీడా పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన సన్‌వ్యాలీ స్కూల్ విద్యార్థి హర్షిత్‌రావును కరస్పాండెంట్ సురేష్, ప్రిన్సిపల్ సతీష్, పీఈటి సాంబయ్య, పాఠశాల సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు దంపతులు దత్తాత్రేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం కాటారం మండలంలోని ధన్వాడలో దత్తాత్రేయస్వామి అలయంలో దత్తాత్రేయ నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

విద్య వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు







నవతెలంగాణ-భూపాలపల్లి

విద్య వైద్య ఆరోగ్య రంగాలతో పాటు మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. శనివారం రేగొండ మండలం భాగిర్తిపేటలో బుద్ధారం నుండి కొడవటంచ వరకు రూ.50కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు, రూ.130కోట్లతో నిర్మించనున్న నూతన ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు, రూ.10కోట్లతో నిర్మించిన ఆయుష్ భవనం ప్రారంభోత్సవం, జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి 2ఇంక్లైన్ వరకురూ.4కోట్లతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరన్ ఖరేతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షత వహించగా మంత్రులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ... జిల్లాలో పలు అభివృద్ధి వద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకోవడంతో పాటు ఆయుష్ బిల్డింగ్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వైద్యులు, సిబ్బంది కొరత ఉందని 130 కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాల, హాస్టల్ భవనానికి శంకుస్థాపన దానికి తోడు నర్సింగ్ కళాశాల ఈ ప్రాంతానికి మంజూరు చేసామని హామీ ఇచ్చారు. మాట నిలబెట్టుకునే విధంగా తమ ప్రభుత్వం సంపూర్ణంగా పనిచేస్తుందని తెలిపారు. మహిళా సాధికార అనేది రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్రహ్మాండంగా మొదలు పెడితే మధ్యలో ఆపేసారని అన్నారు. తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని రూ.5లక్షలు సరిపోవని రూ.10లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఆరోగ్య ఇబ్బందులు ఉన్న పది లక్షల వరకు ఒక ఖర్చు పెట్టుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతి పేదవానికి ఐదు లక్షల రూపాయలతో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. గత 10 ఏళ్ల భూములకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. 200 యూనిట్లు కరెంటు ఇస్తామని హామీ ఇచ్చినట్టుగానే కరెంట్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. పలిమేల, గోరికొత్తపల్లికి అంబులెన్స్ కావాలని ఎమ్మెల్యే కోరారని, మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జిలు పెంచినట్లు తెలిపారు.

అనంతరం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ విద్య, వైద్య రంగాన్ని ప్రభుత్వం రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు 203వైద్య సిబ్బంది పోస్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాలు భద్రపరిచేందుకు ఏసీ గదిని మంజూరు చేయాలని సూచించారని, మంజూరు చేస్తామన్నారు. మహారాష్ట్ర నుంచి అనేకమంది ప్రజలు జిల్లా కేంద్ర ఆస్పత్రికి వైద్య సేవలకు వచ్చే అవకాశం ఉందని, వారికి వసతి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. చిట్యాల ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. రేగొండ నుంచి గణపురానికి భూపాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గోరుకొత్తపల్లి మండలానికి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరినట్టు చెప్పారు. నర్సింగ్ కళాశాలకు మంజూరు చేమని, నర్సింగ్ కాలేజీ భవన నిర్మాణానికి రూ.26 కోట్లు మంజూరు చేశారని జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తమ పరిధిలో ఉన్న శాఖల నుండి నిధులు మంజూరు చేయాలని మంత్రుల ను కోరారు. నూతన కళాశాలకు అవసరమైన సౌకర్యాలు, ఫర్నీచర్ మంజూరు చేయాలని కోరారు. ఆయుష్ భవనంతో పాటు వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, 200 పోస్టులు మంజూరు చేసిందని తెలిపారు. సింగరేణి సంస్థ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను నింపాలని, సిఎండి ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. బొగ్గు, ఇసుక బూడిదల లారీలు నిరంతరం వాహనాల వల్ల ప్రమాదంలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని భూపాలపల్లికి రింగ్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. రామప్ప నుండి డిబిఎం 38కు లింకు కలిపితే గోరు కొత్తపల్లి, రేగొండ, చిట్యాల, గణపురం నాలుగు మండలాలలో 44,700 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.50కోట్లతో శంకుస్థాపన చేశామని వివరించారు. రూ.130కోట్లతో మెడికల్ భవనానికి, 15 కోట్లతో నిర్మించిన ఆయుష్ భవనం ప్రారంభోత్సవం, అంబేద్కర్ సెంటర్ నుండి 2 ఇంక్లైన్ వరకు రూ.4కోట్లతో సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

'చిట్యాల' కాంగ్రెస్‌లో రాజుకుంటున్న వర్గపోరు

గురుకుల పాఠశాల ప్రోగ్రాంలో ప్రోటోకాల్ మిస్

ప్రిన్సిపాల్ తీరుపై కొంతమంది కాంగ్రెస్ నాయకుల అసహనం

నవతెలంగాణ-చిట్యాల



స్టేట్ మెనూ ప్రోగ్రాం ప్రారంభోత్సవం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కోసం ఏర్పాటు చేసిన స్టేజీలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూర్చోవడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల కోసమా రాజకీయ నాయకుల కోసమా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల వెలుగు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రోటోకాల్ పాటించలేదని కాంగ్రెస్ స్థానిక నాయకులు ప్రిన్సిపాల్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అసలు గురుకులాల్లో ప్రభుత్వ ప్రోగ్రాంలో ఎమ్మెల్యే కోసం ఏర్పాటు చేసిన స్టేజీలో అధికార పార్టీకి చెందిన నాయకులు స్టేజ్‌పై కూర్చోవడం ఏమిటి? కొంత మంది నాయకులను మాత్రమే స్టేజ్‌పైకి పిలవడం, మరి కొందరిని పిలవకపోవడం పట్ల అధికార పార్టీకి చెందిన నాయకులే ప్రిన్సిపాల్‌పై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ప్రభుత్వ ప్రోగ్రాంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కూర్చోవచ్చా ? ప్రిన్సిపాల్ ఎందుకు ప్రోటోకాల్ పాటించలేదు? అని కాంగ్రెస్ నాయకుల ప్రశ్న? దీనిపై మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల్లో లుకలుకలు ఉన్నాయని అర్థమవుతోంది. ఎమ్మెల్యే ప్రోగ్రాం ముగించుకొని వెళుతున్న క్రమంలో నాయకుల్లో అసహనం బాహాటంగానే బయటపడింది. స్టేజీ పైకి నన్నెందుకు పిలవలేదు, నన్నెందుకు పిలవలేదు అని చర్చించుకోవడం నాయకుల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో కాంగ్రెస్ చిట్యాల మండలం పార్టీలో వర్గాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయమై ప్రభుత్వ ప్రోగ్రాం పట్ల ప్రోటోకాల్‌పై ప్రిన్సిపాల్‌ను 'నవతెలంగాణ' వివరణ కోసం ఫోన్‌కాల్ చేయగా తన ప్రమేయం లేకుండానే జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే రావడంతో అందరూవచ్చి స్టేజిలో కూర్చున్నారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.



రాజీమార్గమే..రాజమార్గం

కక్షిదారులు తమ కేసుల్లో రాజీ కుదుర్చుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, చైర్మన్ ఎస్విపి సూర్య చంద్ర కళ

నవతెలంగాణ-ములుగు

కక్షి దారులు తమ కేసులను రాజీ కుదుర్చుకొని ప్రశాంతమైన జీవనాన్ని గడపాలనీ జాతీయ లోక్ అదాలత్‌లో 1882 పెండింగ్ కేసులను పరిష్కరించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్ ఎస్విపి సూర్య చంద్ర కళ తెలిపారు.ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ములుగు-చైర్మన్ ఎస్విపి సూర్య చంద్ర కళ జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించారు.అనంతరం జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గమని, ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకొని, ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని తెలిపారు. లోక్ అదాలత్ తమ కేసులను రాజి చేసుకుంటే అప్పీల్ ఉండదని ఇదే అంతిమ తీర్పు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ములుగు , జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జె సౌక్య , ఎస్.రవీందర్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ములుగు, బార్ అసోసియషన్ అధ్యక్షులు ఏం.వినయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

నవతెలంగాణ-ములుగు



ప్రతి విద్యార్థికి నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని ఉద్దేశంతో 40శాతం డైట్ చార్జీలను పెంచిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డైరెక్టర్ టిసిఆర్ అండ్ టిఐ సముజ్వల, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌లతో కలిసి ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి డైట్ మెనూచార్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరంకలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవిచందర్ మాట్లాడుతూ గత పదేండ్లుగా గత పాలకులు డైట్ చార్జీలను పెంచకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందలేకపోయిందని, నేడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి 40 శాతం డైట్ చార్జింగ్ పెంచారని అన్నారు. డైట్ చార్జ్ పెంచడమే కాకుండా 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన హాండ్ బుక్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అనందరిని ఆకట్టుకున్నాయి.కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిడి పోచం, డిఈఓ పాణిని, డిడబ్లుఓ శిరీష, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆశ వర్కర్ల బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు

అసెంబ్లీ సమావేశాల్లో ఆశవర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 నిర్ణయించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 నుండి 31 వరకు జరిగే రాష్ట్ర వ్యాప్త బస్సుయాత్ర పోస్టులను శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని హెల్త్ సబ్‌సెంటర్ ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఆశ వర్కర్ల బస్సు యాత్ర ఈనెల 15న నిర్మల్ జిల్లాల ప్రారంభమవుతుందని ములుగు జిల్లాకు ఈనెల 27న వస్తుందని తెలిపారు. డిసెంబర్ 31న ఇందిరాపార్క్ వద్ద ముగుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఆశాలకు 18000 పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దీనిపై ఈ అసెంబ్లీ సమావేశాలు నిర్ణయం తీసుకొని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆఆర్ నీలాదేవి, రజియా, సుజాత, రజిత, కేత, కవిత, నిఖిల్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలి

ఎస్టీయూ రాష్ట్ర సంఘ ప్రధానకార్యదర్శి జి సదానందం గౌడ్

నవతెలంగాణ-ములుగు

సమగ్ర శిక్షా ఉద్యోగులకు వెంటనే పే స్కేల్ వర్తింపజేయాలనీ ఎస్టీయూ రాష్ట్ర సంఘ ప్రధానకార్యదర్శి జి సదానందం గౌడ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయు)రాష్ట్ర ప్రధానకార్యదర్శి సదానందంగౌడ్ పాల్గొని మాట్లాడారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఏ.సదయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్, ప్రధానకార్యదర్శి ఏళ్ల మధుసూదన్, కోశాధికారి పోరిక శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం క్రిష్ణయ్య, రమేష్, హన్మకొండ జిల్లా ప్రధానకార్యదర్శి రాంబాబు, ములుగు ఉపాధ్యక్షులు మూడ్ కసన్ సింగ్, ములుగు మండల అధ్యక్షులు మహ్మద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గంతో ఇరువార్గాలకు మేలు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి

జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణబాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఇరు వర్గాలకు రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి నారాయణబాబు అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణబాబు మాట్లాడారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజీ మార్గంలో నడవాలని సూచించారు. రాజీతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లింగంపల్లి విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, బెంచ్ మెంబర్లు మంగళంపల్లి రాజ్ కుమార్, పారనంది సురేందర్, సిహెచ్. అశోక్ రెడ్డి, కనపర్తి కవిత, న్యాయవాదులు సంగేమ్ రవీందర్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

భూములు లాక్కుంటే ఊరుకోం

ఎంతటి వారైనా మా భూముల్లో అడుగుపెట్టనివ్వం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



తాతల కాలం నుంచి సాగు చేసుకుంటూ జీవిస్తున్న తమ భూములను లాక్కుంటే ఊరుకోబోమని,ఎంతటి వారైనా తమ భూముల్లో అడుగుపెట్టనివ్వమని పలిమెల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారులు పలిమేల రైతుల పట్ల ఉదారభావంతో వ్యవహరించాలని, అమ్మినవారు ఎవరో, కొన్నవారు ఎవరో, ఏయే సర్వే నెంబర్లు రిజిస్ట్రేషన్ చేశారో పలిమేల తహశీల్దార్ కార్యాలయంలోని నోటీసు బోర్డుపై వాస్తవాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పలిమేల మండల కేంద్రం నుండి రైతులందరం కలిసి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు పాదయాత్ర చేసి కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు. కొందరు పట్టణాల్లో ఉండే దళారులు తమ భూములను కార్పొరేట్ కంపెనీకి అమ్ముకుంటున్నారని ఆరోపించారు.

కేజీబీవీలో సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బాగాంధీ విద్యాలయంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా బృందం కేజీబీవీని సందర్శించి విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకోవడానికి వెళితేలోపలికి రానివ్వకుండా ప్రిన్సిపాల్ అడ్డుకు న్నార న్నారు. పాఠశాలలో అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని సందర్శించడానికి వెళితే వాళ్ల బండారం బయటపడుతుందని ఉద్దేశంతో లోపలికిరాకుండా అడ్డుకోవడం సరైంది కాదన్నారు. పాఠశాల ఆవరణలో కుక్కలు పందులు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. ఫుడ్‌పాయిజన్ ఘటనల గురించి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. హాస్టల్లో నెలకొన్న సమస్యలు ఎస్ఎఫ్ఐ దృష్టికివస్తే ఉద్యమిస్తారని భయంతో పాఠశాల సమస్యలను గోప్యంగా ఉంచుతూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాల హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే ఎస్ఎఫ్ఐ చూస్తూ ఊరుకోదని రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వెంటనే స్థానిక ఉన్నత విద్యా అధికారులు మండలంలోని కేజీబీవీని సందర్శించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ, కేవీపీఎస్ మండల కార్యదర్శి మనోహర్, నాయకులు కీర్తన, నజరీన్, స్నేహ, ఆర్య, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్రంలో కొన్ని రోజులుగా ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో కల్తీ ఆహారం తినడంవలన 42 విద్యార్థులు చనిపోవడమేగాక చాలా మంది ఆసుపత్రుల పాలవడంతో ఇటువంటి పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం విద్యార్థుల కోసం కొత్త నియమం ప్రవేశపెట్టిందని డిప్యూటీ తాసిల్దార్ ఫణి కిషోర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో ఆయన విద్యార్థులతో కలిసి భోజనంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు పోషకాహారం అందించడానికి వసతి గృహాల్లో కొత్త మెనూను ఈరోజు నుండి ప్రారంభించింది, దీనికోసం 40శాతం కాస్మోటిక్, చార్జీలను 200 శాతంకు పెంచిన నేపథ్యంలో ప్రస్తుతం మెనూలో మార్పులు చేశారు. ఇందులో భాగంగా ఒక్కో వారం మెనూ మారుతుండగా. నెలకు రెండుసార్లు మటన్, చికెన్ విద్యార్థులకు పెట్టనున్నారని డ్యూటీ ఫణి కిషోర్ తెలిపారు. అలాగే వీటితో పాటు ఉడికించిన గుడ్లు, బ్రేక్ టైమ్‌లో పండ్లు, మిల్లెట్ బిస్కెట్లు ఇస్తారన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకులకు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం లోని వడిచెర్ల గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిని గండి సురేష్ మాదిగను ,ఉపాధ్యక్షుడు నల్ల ఉపేందర్ మాదిగకు ఎమ్మార్పీఎస్ నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని సన్మానం చేయడం జరిగింది . ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల మాజీ ఎంపీపీ అరుగొండ పర్శరాములు సతీమణి ఆరుగొండ జ్యోతి మృతి చెందడంతో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి చరవాణిలో మాట్లాడి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న ,సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ లు మాజీఎంపీపీ అరుగొండ పర్శరాములు సతీమణి ఆరుగొండ జ్యోతి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారిని పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో క్రాంతి, జ్యోతి భాస్కర్, దాచేపల్లి నర్సింగరావు, గుర్రపు బాలరాజు, దేవరకొండ రమేష్, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ జనుల ఐక్యతకు గోపా ముందుండాలి

- జిల్లా అధ్యక్షునిగా మేకపోతుల ఆంజనేయులు గౌడ్





నవతెలంగాణ-జనగామ

రాజ్యాధికార సాధన లక్ష్యసాధనకు శ్రమిస్తున్న బహుజనుల భాగస్వామి గౌడ సమాజం ఐక్యతకు గోపా ముందుండి నడిపించాలని గోపా నాయకులు కోరారు. శనివారం ఉదయం స్థానిక కెమిస్ట్‌భవన్‌లో జరిగిన గోపా జనగామ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులుగౌడ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న గోపా రాష్ట్రఉపాధ్యక్షులు కుర్రెముల యాదగిరి, చెక్కిళ్ళ మధు సూదన్‌గౌడ్, వ్యవస్థాపక అధ్యక్షుడు కన్న పరశురాములుగౌడ్ ప్రసంగించారు. జిల్లాలో ఇప్పటికే మండల కమిటీలు ఎన్నిక జరుపు కొని జిల్లా కమిటీని ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. గత రెండేళ్లకాలంలో జిల్లా కమిటి నిర్వహించిన కార్య క్రమాల నివేదికను కార్యదర్శి రాజబోస్ సమర్పించగా సభ్యులు ఆమోదించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు మెకపోతుల ఆంజనేయు లు గౌడ్ తిరిగి ఎన్నికయ్యారు. అంబటి రాజయ్య, దూడలరమేష్, బి.చొక్కయ్య, బి.కృష్ణమూర్తి, వి.విజయకుమార్, జి.రామకృష్ణ తదితరులు ప్రసంగించారు.

గోపా జిల్లా నూతన కార్యవర్గం ...

అధ్యక్షునిగా మేకపోతుల ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా భైరగోని శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా దూడల సంపత్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా గూడ రాజబోసు గౌడ్, మాచర్ల ప్రభాకర్‌గౌడ్, బుడిగె కృష్ణమూర్తిగౌడ్, అంబటి అంజయ్య గౌడ్, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్, కార్యదర్శులుగా దూరి ఉపేందర్ గౌడ్ ,కొయ్యడ శ్రీరామ్ గౌడ్ ,మాచర్ల బాలరాజుగౌడ్, ఓడపల్లి అశోక్ గౌడ్ సహాయ కార్యదర్శులుగా మాచర్ల చంద్రమౌళిగౌడ్, వనమోయిన వెంకన్నగౌడ్, కుర్రెముల మోహన్‌గౌడ్, తాళ్లపల్లి బాబు గౌడ్, కుర్ర సురేందర్ గౌడ్ , కార్యవర్గ సభ్యులుగా తొలుపునూరి రామచంద్రంగౌడ్, బిక్కి రవీందర్‌గౌడ్, తోట మల్లేష్‌గౌడ్, వెలిశాల రాంనర్సయ్యగౌడ్, బత్తిని చొక్కయ్య గౌడ్, నర్మేట కృష్ణగౌడ్, గౌరవ సలహాదారులుగా తీగ సిద్ధిమల్లయ్య గౌడ్, అంబటి రాజయ్యగౌడ్, మాచర్ల రాములు గౌడ్, దూడల రమేష్ గౌడ్, వగలబోయిన విజయ్ కుమార్‌గౌడ్, మడిపల్లి ఐలయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శాయంపేట ఎస్ఐగా పరమేష్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎస్సైగా పరమేష్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ సిహెచ్.ప్రమోద్ కుమార్ సిసిఎస్ కు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఆత్మకూరు ఎస్సైగా పనిచేస్తున్న పరమేష్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆయనకు ఎస్సై ప్రమోద్ కుమార్, ఏఎస్ఐ కుమారస్వామి, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

ఏసీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నడికూడ

పరకాల ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సతీష్ బాబుని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మలహాల్‌రావు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, నాయకు లు తాళ్ల నవీన్ ముదిరాజ్, దుప్పటి సదానందంలు శనివారం మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నిరుపేదకుటుంబానికి అండగా ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

కటికదరిద్రంతో కుటుంబాన్ని పోషించుకుంటున్న నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అండగా నిలిచారు. పుట్టుకతో అందుడుగా ఉన్న మారోజు శంకరాచారి ఫ్లూటు వాయిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శంకరాచారి, సునీత దంపతుల కుమార్తె అఖిల వివాహం ఈనెల 14న శనివారం ఉండటంతో ఝాన్సీ రెడ్డి శంకరాచారి ఇంటికివెళ్లి అఖిలను ఆశీర్వదించి రూ.25వేలయ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని ఝాన్సీ రెడ్డి తెలిపారు. ఝాన్సీరెడ్డి ఆర్థిక సహాయం అందించడం పట్ల శంకరాచారి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న గౌడ్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్, ఎడవల్లి సోమల్లయ్య, కామారపు సునీల్ తో పటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ రిజ్వాన్ బాషా

- 16 పరీక్ష కేంద్రాల్లో 5471 మంది అభ్యర్థులు



నవతెలంగాణ-జనగామ

జిల్లాలో ఆదివారం సోమవారం నిర్వహించు గ్రూప్-2 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం, జిల్లా కేంద్రంలోని ఏబీవీజూనియర్ కళాశాలలో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, మెడికల్ కిట్, బయోమెట్రిక్ పరికరాలు, సీసీ కెమెరాలను పర్యవేక్షించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తరగతి గదుల్లోని బెంచీలపై అతికించిన హాల్‌టికెట్‌ల నంబర్‌లను అత్యంత జాగ్రత్తగా, సక్రమంగా ఉండే విధంగా సరిచూసుకోవా లన్నారు. అలాగే బ్లాక్ బోర్డుపై అభ్యర్థుల సీటింగ్ వివరాలు, పరీక్ష కేంద్రాల ముందు సూచిక వివరాల వంటి అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు తికమక పడకుండా పరీక్ష కేంద్రాన్ని సూచించే విధంగా ఫ్లెక్సీ, బ్యానర్ లను సరైన విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 15,16వ తేదీల్లో ఉదయం 10గంటల నుంచి 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 3గంటల నుంచి 5:30 గంటల వరకు నాలుగు పేపర్ల వారిగా ఈ పరీక్ష జరగనుందని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో మొత్తం 5471 మంది అభ్యర్థులు 16 పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. అలాగే గ్రూప్-2కు హాజరయ్యే అభ్యర్థులందరికీ జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు...

అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, ఆభరణాలు ధరించరాదని సూచించారు. మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే లిసమీకత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9052308621 టోల్ ఫ్రీ నంబరులోలి సంప్రదించి, వారి సందేహాలను నివత్తి చేసుకోవాలని కోరారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలి

- రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక అధికారి షఫీయుల్ల



నవతెలంగాణ-పాలకుర్తి

గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పీఆర్అండ్ఆర్‌డీ ప్రత్యేకఅధికారి షఫీయుల్ల విద్యార్థినీలకు సూచించారు. గురుకుల పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు అన్ని గురుకులాల్లో ఒకే రకమైన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏకరీతి ఆహారం కార్యక్రమాన్ని మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో డి ఆర్‌డిఓ, మండల ప్రత్యేక అధికారి వసంతతో కలిసి ప్రారంభించారు. మండలంలోని గూడూరులో గల గిరిజన గురుకుల బాలికల పాఠశాల్లో గిరిజన గురుకులాల ఓఎస్‌డి చంద్రకళ ఏకరీతి ఆహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన సరుకులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షఫీయుల్ల మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థినీలు వార్షిక పరీక్షల్లో ప్రతిభను కనబరిచేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. రోజు వారీ, వారం, నెలరోజుల ప్రణాళికను ముందస్తుగానే తయారు చేసుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాలల చదివే విద్యార్థిని విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కాస్మోటిక్ ఛార్జీలు పెంచిందని తెలిపారు. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి పెట్టిందని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ మెనూప్రకారం విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని గురుకుల పాఠశాల నిర్వాహకులకు ఆదేశించారు. కామన్‌డైట్‌మెను అమలు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పాలకుర్తి, అయ్యంగారిపల్లి గ్రామాల్లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకంలో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలిం చారు. మండల కేంద్రంలోని ఎస్సీబాలుర వసతిగృహంలో తహసిల్దార్ పి.శ్రీనివాస్, బిసిబాలుర వసతిగృహంలో ఎంపీడీవో ఎ.రాములు, గూడూరులో గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో జిల్లా అధికారులు వేరువేరుగా కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయాసంక్షేమ వసతిగృహాల్లో అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటరవీందర్,ఎంపీఓరవీందర్, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు సంధరాజా స్వరూప, రేణుకరాథోడ్, ఆర్ఐ రాకేష్, ఏపీవో అంబాల మంజుల, పంచాయతీ కార్యదర్శులు వెంకటాచారి, చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ కుమార్‌లు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యల పరిష్కారంకై ఛలో హైదరాబాద్

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గ్రామపంచాయితీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి సీఐటీయూ నిర్వహిస్తున్న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని కార్మికులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా గౌరవఅధ్యక్షులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తిరాజు పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్‌వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగకార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా పలుజిల్లాల్లో 10 నెలలుగా వేతనాలు లేక పస్తూలుండి పనులు చేస్తున్నారన్నారు. కుటుంబ అవసరాలకోసం అప్పులపాలవుతున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వానికి వేతనాలబకాయిలపై పలుమార్లు విన్నవిం చినప్పటికీ ఫలితంలేకుండా పోయిందన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానంతో పలువిధాల విధులునిర్వర్తిస్తూ 186మంది కార్మికులు చనిపోయారని, వారికి ఇన్సూరెన్స్‌సౌకర్యం, ప్రభుత్వతరపు ఆర్థిక సహాయానికి నోచుకోలేదన్నారు. బాధిత కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. పొద్దున లేచిన దగ్గరనుంచి విపత్కర పరిస్థితిని సైతం లెక్కచేయకుండా ప్రాణాలుపణంగా పెట్టిచాకిరీ చేస్తున్న పాలకులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ప్రభుత్వపాలకులు పంచాయితీ సిబ్బంది పట్ల వివక్షత చూపుతున్నారని కార్మికులు గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాల సౌకర్యాల కోసం పనిచేస్తున్నారని గుర్తెరగాలని హెచ్చరించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం 51 జీఓ నెంబరుతో ఇబ్బందులపై గత అసెంబ్లీలో 21మంది ఎమ్మెల్యేలు మాట్లాడినా ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా 51జీఓ సారించాలన్నారు. ప్రత్యేక నిధుల్ని కేటాయించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరినీ క్రమబద్ధీకరణ చేయాలని ఈనెల 17న ఛలో హైదరాబాద్ కార్యక్రమం ఇందిరా పార్కులో జరుగున్నదని గ్రామ పంచాయితీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి కోడేపాక యాకయ్య గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు బోసురాజు, కుంభం రాజు, చింత వినయ్, సింగపురం అనిల్, సింగపురం ధర్మరాజు, సింగపురం బ్రహ్మం, సింగపురం సారయ్య, సింగపురం స్వరూప, మేడ కోమల, సింగపురం స్వరూప, సింగపురం లక్ష్మి, సింగపురం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి : ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పని చేసేందుకు, కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాతాపురం, తొర్రూరు, ఈరవెన్ను గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో గ్రామాలసమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం కషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఆరుగ్యారెంటీలను అమలు చేసి దేశానికే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో లక్షలాదిమంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు.

రైతులకు సకాలంలో సాగునీరు అందించాలనే సంకల్పంతో సొంత ఖర్చులతో కాలువలను మరమ్మతులు చేసి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి పూడికను తొలగించామని తెలిపారు. ఉపకాలువలను మరమ్మతులు చేస్తున్నామని అన్నారు. చెరువులను నింపి రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేస్తున్న ఒకౌషి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, గడపగడపకు ప్రచారం నిర్వహించి స్థానికసంస్థల ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి, రాబోవు స్థానిక పోరులో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, కసిరబోయిన కష్ణమూర్తి, చిలువేరు బాలరాజు, బిర్రు సోమేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, చిలువేరు కృష్ణమూర్తి, గోనె మహేందర్‌రెడ్డి, లోనే శ్రీనివాస్, మారుజోడు సంతోష్, మార్కెట్ డైరెక్టర్లు గోనే అశోక్ రెడ్డి, పసులాది యాకయ్య, గోనె కార్తీక్ రెడ్డి, ఏలూరి యాకన్న, పాల్గొన్నారు.

గురుకులంలో కామన్ డైట్‌మెను ప్రారంభం



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని అన్నిగురుకుల ఆశ్రమ పాఠశాల హాస్టల్లో పాఠశాలల్లో అందించనున్న కామన్ డైట్ మెనూను శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజనబాలుర ఆశ్రమ పాఠశాలలో నాయబ్ తహశీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, ఏసీఎంలో శ్రీరాములు తల్లిదండ్రులతో కలిసిప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద విద్యార్థు లు వివిధ ఎస్సీ,ఎస్టీ,బీసీగురుకులాల్లో ఆశ్రమపాఠశాలల్లో,హాస్టల్లో విద్యను అభ్యసిస్తున్న వీరికి పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతోరాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్‌ఛార్జీలను పెంచడం సంతోషం అన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి మంచి ఆహారం అందించడంతోపాటు గొప్పగా రాణించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించిన సందర్భంలో తప్పక వారి పిల్లల ఆరోగ్యంతో పాటు వారి పిల్లల అలవాట్లను కూడా పరిశీలించాలని వారు కోరారు. చదువు ద్వారా మాత్రమే గొప్ప జీవితాన్ని పొందగలరని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, స్టాఫ్ సెక్రెటరీ వాసు, ఉపాధ్యాయులు రతన్ సింగ్, సరోజన, జయరాం, రాములు, రాజయ్యవీరన్న, సారయ్య, పరమేశ్వర్,పీడీ ఉపేందర్, శత్రు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ పాఠశాలలో...

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కామన్ డైట్ మెనూను శనివారం జనగామ మైనారిటీ గురుకుల పాఠశాలలో జనగామ ఆర్‌డిఓ కె.గోపిరామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలన్నారు. తల్లితండ్రుల కలలను నెరవేర్చలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పెద్దసంఖ్యలో తల్లితండ్రులు హాజరైనారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.కుమారస్వామి,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ట్రెంగ జనగామ జిల్లా సంఘం ఏకగ్రీవం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జనగామ జిల్లా కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు మతపెల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మహ్మద్ ఖదీర్‌ఖాన్, గుజ్జు రవీందర్, చింతల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల కిషోర్, కోశాధికారిగా కాశర్ల రాజు, ప్రచార కార్యదర్శి తమ్మడి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా సింగారం సాయిబాబా, రాజిడి ఉమ, సోల అశోక్, కార్యవర్గ సభ్యులు కల్లాటి యాదయ్య కే.గాంధీ, వాసం వెంకటేశ్వర్లు, మహ్మద్ అజీమొద్దీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో ఇదే స్ఫూర్తితో ఎన్నికలు జరుపుకుందామని ఎంత ఒత్తిడిచేసినా ఎవరికీ భయపడేది లేదని ఏ గెజిటెడ్ సంఘాలైన ఒత్తిడి చేస్తే తమకు సమాచారం అందించాలన్నారు. అన్ని జిల్లాలలో మన సంఘం సభ్యత్వం తీసుకోవాలని అలాగే అన్ని జిల్లాలో కమిటీలు కూడా వేసుకుందామని మన సంఘాన్ని మనమే పటిష్టపరచుకోవాలని కోరారు.

అంబేద్కర్ జాతీయ అవార్డుకు కొర్నేల్ ఎంపిక



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ నత్తి కోర్నేల్ కు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపిక చేస్తూ సమాచార లేఖను పంపించారు. ఈనెల 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరగనున్న సభలో ప్రదానం చేయనున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నత్తి కోర్నేల్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించి సమ సమాజ స్థాపనకు కషి చేస్తానని అంబేద్కర్ , పూలే స్ఫూర్తితో ముందుకు సాగుతానని తెలిపారు.

మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు అపహరణ

నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని అంబాల గ్రామ శివారులోని ఓ కిరాణా షాపు లో మహిళా మెడనుండి బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. శనివారం బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంబాలకు చెందిన కెత్తే సురేష్, భార్య శ్రీలత దంపతులు కిరాణం షాప్ నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిళ్లపై హెల్మెట్లు ధరించి, షాప్ లోకి ఇద్దరు వచ్చి అలు గడ్డలు కావాలని అడుగాగ లేవని తెలుపడంతో , కూల్ డ్రింక్ కావాలని అన్నారు.కూల్ డ్రింక్ తీసుకొని రమ్మని మా కొడుకుకు తెలుపు తుంటే వెనకనుండి నా మెడలోని 3తులాల బంగారు గొలుసు తెంపుకొని పారిపోయినట్లు బాధితురాలు తెలిపారు. నలుగురు హెల్మెట్లు ధరించి మోటార్ సైకిల్ పై వచ్చిన దశ్యం సీసీ కెమెరాలు రికార్డు అయినట్లు తెలిపారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని సిఐ హరికష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రప్రకాష్



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్‌గా నియామకమైన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. తన నియామకానికి సహకరించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందగట్ల రవి, మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగరాజు, బాసాని లక్ష్మీనారాయణ, మారపల్లి పీటర్, సింగరికొండ రమేష్ గుప్తా పాల్గొన్నారు.

చంద్ర ప్రకాష్‌ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

శాయంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్గా నియమించబడడంతో శనివారం ఆయన స్వగహంలో చంద్ర ప్రకాష్ ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, బాసాని మార్కండేయ, రంగు బాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ శాసనమండలి సభ్యులు, మలిదశ తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాంని శనివారం హైదరాబాద్‌లో వారి నివాసంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో అనంతారం..
సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి
నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డ్ అనంతరం గ్రామం మహబూబాబాద్ మున్సిపాలిటీలో విలీనమైనప్పటికీ ప్రభుత్వాల విధానాల వల్ల, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి విమర్శించారు. శనివారం సీపీఐ(ఎం) వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికసీపీఐ(ఎం) సర్వేల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ రేషన్ కార్డుల సమస్య బాగా ఉందని, .వెంటనే ఈసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిఎడల పెద్ద ఎత్తున బాధితులను సమీకరించి సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పంజాల ఉపేంద్ర. బోనగిరి దేవేందర్, షేర్ల శ్రీనివాస్, జనగాం సైదులు, అంతోటి సంధ్య, కనకం అలివేలు, కనకం అనంతలక్ష్మి, కనకం స్వప్న, కాసు అనురాధ, కోడి లలిత , కల్లేపల్లి లక్ష్మి పోతుగంటి సుజాత, గుగులోతు పద్మ, నూనావత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి
సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే
నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణం 16వ వార్డులో ఎల్బీజీనగర్ నగర్ కాలనీలో అధికారులు శ్రీనివాస్, ఆర్పీ సుమలత కలిసి ఇంటింటికి అర్హులను గుర్తించేందుకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ చేపట్టారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 26 నుంచి జనవరి 6వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రజాపాలన సభల ద్వారా దరఖాస్తులు స్వీకరించిందని, అప్పట్లో దరఖాస్తులు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, . ఈ ఎంపికలో వ్యవసాయ కూలీలు, వితంతువులు, దివ్యాంగులు. ట్రాన్స్ జెండర్, సఫాయి కర్మచారి, ఒంటరి మహిళలు.అట్టడుగున ఉన్న పేదవాళ్లను, గిరిజనులకు ప్రాధాన్యతలు ఇవ్వాలన్నారు. అలాగే అర్హులైన వాళ్లకు పెన్షన్లు, రేషన్ కార్డులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమల చేయాలని లేనిఎడల దశలవారీగా ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమం క్రమంలో ఎస్కే.ముఖరంజాన్ బానోతు ప్రకాష్, బానోతు సుమన్కాలనీ వాసులు తదితరులు పాల్గున్నారు.

శంకుస్థాపన శిలాఫలకాలకే పరిమితమైన వైఎస్ఆర్ కాలనీ
సీపీఐ(ఎం) వన్‌టౌన్ కార్యదర్శి రావుల రాజు
నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డు లోని వైఎస్ఆర్ కాలనీ అభివద్ధి శంకుస్థాపనలకు, శిలాఫలకాలకే పరిమితమయిందని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు విమర్శించారు. శనివారం మహబూబాబాద్ పట్టణం 17వార్డులోని వైఎస్ఆర్ కాలనీలో తోట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ప్రజా సమస్యల పై ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు మాట్లాడుతూ ఈ ప్రాంత కాలనీ అభివృద్ధి కోసం రూ.14లక్షల నిధులతో 2023 అక్టోబర్ 5న శిలాఫలకం వేసి శంకుస్థాపన చేసి సంవత్సరాలు గడుస్తున్నా చేసింది మాత్రం ఏమీలేదన్నారు. కాలనీలలో నడవటానికి సరైన రోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని స్థానిక సమస్యలు పరిష్కరించాకపితే కాలనీ ప్రజలతో కార్యాలయాలు ముట్టడిమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తోట రమేష్, తోట యాకయ్య కేదాసు అన్వేష్. కోటేష్. బీఎస్ రెడ్డి, రమేష్, వెంకన్న, సోమయ్య అలకుంట్ల ఎల్లమ్మ, దుంప రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి
సీపీఐ(ఎం) పట్టణ నాయకులు నక్క సైదులు
నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ మహబూబాబాద్ పట్టణ నాయకులు నక్క సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డులో బోరింగ్ తండా, రామ్ సింగ్ తండా, ముత్యాలమ్మ గుడి తండా, కుమ్మరి కుంట్ల తండాలో సర్వే నిర్వహించారు. సర్వే నిర్వహించగా సర్వేలో ఇందిరమ్మ ఇండ్లు, కరెంటు మీటర్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులు, రైతు బంధు, రైతు రుణమాఫీ సర్వేలో సీపీఐ(ఎం) బందానికి వివరించారు. అనంతరం హేమానాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ నాయకులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు విమర్శించారు. సర్వేలో వచ్చిన సమస్యల పరిష్కారం కొరకై దశలవారీగా ఆందోళన పోరాటాలు ప్రజల ప్రక్షాన చేస్తామని వారు హెచ్చరించారు. ఈసర్వే కార్యక్రమంలో నాయకులు నల్ల మాస బేబీ, లింగాల అనుష, భూక్యా రాజేశ్వరి, బేతమల్ల పద్మ, మచ్చ వసంత, అరుణ, జరీనా, రామకష్ణ, వెంకటేశ్వర్లు, జాటోతు భవాని, మహంకాళి భవాని, భూక్యా వెంకటేష్, కొప్పుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్ రేషన్ కార్డులు ఇవ్వాలి.
సీపీఐ(ఎం) పార్టీ నాయకులు గంధసిరి శ్రీనివాస్
నవతెలంగాణ - కురవి



మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇంటి ఒటి సర్వేను పార్టీ జెండా ఊపి గంధసిరి శ్రీనివాస్ శనివారం ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పార్టీ హయంలో అధికార అహంకారతో ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెట్టారని, ప్రజల సమస్యలను గాలికి వదిలేసి అక్రమంగా సంపాదించుకోవడం, భూములు కబ్జాలు చేసుకోవడంలో ముందంజలో నిలబడిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేక వాగ్దానాలు, హామీలు ఇచ్చి.. వంద రోజులు లోపు అన్ని అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ వరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఏదైతే 6 గ్యారెంటీలు వాగ్దానం చేశారో వాటిని తక్షణమే అమలు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదే విధంగా మహబూబాబాద్ జిల్లాలోనే అతిపెద్ద ఉమ్మడి కురవి మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి ఏమీ జరగలేదన్నారు. కురవి మండల కేంద్రంలోని 13వ వార్డు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ కురవి గ్రామ కార్యదర్శి కట్ల కష్ణయ్య, సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య, నాయకులు గంధసిరి జ్యోతిబసు, వీరేందర్, వీరలక్ష్మి, రాంచంద్రు తదితరులు పాల్గొన్నారు.

గంగారం ఏఈడబ్ల్యూసీఏ నూతన కమిటీ ఎన్నిక
నవతెలంగాణ-గంగారం

మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామంలో ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం (ఏఈడబ్ల్యూసీఏ) గంగారం మండల నూతన కమిటీ ఎంపిక జరిగింది. రాష్ట్ర ప్రతినిధుల బృందం ధనసరి అంజయ్య, చుంచసారయ్య, కొట్టం సాయిలు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులుగా చుంచ శ్రీను, జనరల్ సెక్రెటరీగా సువర్ణపాక సమ్మయ్యలు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో యాప బ్రహ్మయ్య, వజ్జ సుభాష్, పూనెం పూర్ణచందర్, ఈసం నరసింహ రావు, సారంగపాణి ఇరుప నారాయణ పటేల్‌లు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే..
నవతెలంగాణ -కురవి



సుదనపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వేలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, రూ. రెండు లక్షల రుణమాఫీ కాని రైతులు చాలామంది ఉన్నారని, పెన్షన్ సమస్య, గ్యాస్ సబ్సిడీ పడని వాళ్ళు, రేషన్ కార్డు లేని వాళ్ళు ఉన్నారన్నారు. కోతుల సమస్య తీవ్రంగా ఉందన్నారు. రోడ్లు సమస్య, సిమెంట్ రోడ్లు వేయాలని, 50 ఎకరాలు పోనికరి గుట్ట అన్యాక్రాంతమైందని రైతులు వాపోయారు. ఈకార్యక్రమంలో మధ్యల నరేష్, కర్పూరపు వెంకన్న, గాండ్ల సత్యం, గాండ్ల ఉప్పలయ్య, భయ్యా వీరన్న, సులువురు రమేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

పేదోడి పిల్లల కడుపు బాధలు తీర్చిన ఇందిరమ్మ ప్రభుత్వం..

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
గురుకుల పాఠశాలలో మెనూ షాట్ ఆవిష్కరణ..
విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీ
నవతెలంగాణ-మరిపెడ

ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదోడి పిల్లల కడుపు బాధలను అర్థం చేసుకొని విద్యార్థులకు మెనూ చార్ట్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం ఉత్సవాలలో భాగంగా శనివారం మరిపెడ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మెనూ షాట్ ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ కు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, తో కలిసి మంత్రి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత పదేళ్లలో మొదటిసారిగా, సంక్షేమ హాస్టళ్ల చరిత్రలో తొలిసారి డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచే విప్లవాత్మక నిర్ణయమన్నారు. పేద కుటుంబాల నుండి వచ్చిన పిల్లలందరికీ వారి తల్లిదండ్రులకు ఎలాంటి బాధలు కలిగించవద్దని ప్రభుత్వం వారి సంక్షేమానికి రూ.500 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. పిల్లల తల్లిదండ్రులు మా పిల్లలు డాక్టర్లు ఇంజనీర్లు, కలెక్టర్లు కావాలని కలలుగంటున్న ఆశలు నెరవేర్చే విధంగా విద్యార్థులు చదువుకోడానికి సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు. వారి ఆశలు నెరవేర్చే విధంగా విద్యార్థులు ఉన్నత చదువుల కోసం కృషిచేసి తల్లిదండ్రుల కోరికలను తీర్చాలని విద్యార్థులకు మంత్రి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రథమ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలందరికీ సంక్షేమాన్ని, అభివృద్ధిని సాధించే విధంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ హాస్టళ్లలో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించే కార్యక్రమంతో పాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను ఎంపొందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టళ్లలో ఈ పథకం అమలు చేస్తున్నారని, తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కాలేజ్ లో కామన్ డైట్ మెనూ ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సరదాగా మాట్లాడుతూ అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మూడు మండలాలకు 108 వాహనాలు ప్రారంభం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ ఆవరణంలో దంతాలపల్లి, సీరోలు, నరసింహులపేట మూడు మండలాలకు చెందిన 108 వాహనాలను పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌లు ప్రారంభించారు. టీజీ డబ్ల్యూ ఆర్ ఈఐఎస్ పాఠశాలను సందర్శించి పిల్లలతో ముచ్చటించారు.





అందుతున్న సేవలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని ఆరోగ్య తెలంగాణగా, విద్య తెలంగాణగా రూపొందించడం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మీఆరోగ్యం కోసం పోషకాహారం..
ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

పిల్లల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గురుకుల పాఠశాలలకు పోషక ఆహారం అందించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ పేద విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత చదువులతో ముందుకు సాగాలని సూచించారు,

అంబేద్కర్ ఆశయాలకు అనుకూలంగా విద్య ఉండాలి: కలెక్టర్

ప్రతి వాళ్లు చదువుకోవాలని కలలుగన్న భారత రాజ్యాంగ నిర్మాత బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయాలకు అనుకూలంగా గురుకుల విద్యాలయ విద్యార్థులు చదువుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యార్థులకు సూచించారు. ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అంబేద్కర్ కృషి వల్లనే పేద పిల్లలకు ఇలాంటి విద్య, భోజనం వచ్చిందనే విషయాన్ని మరిచిపోవద్దని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలోఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్, రెవెన్యూ కె.వీర బ్రహ్మాచారి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్, తహసిల్దార్ డి.సైదులు, ఎంపీడీవో విజయ, కమిషనర్ నరేష్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె.మురళీధర్, డాక్టర్ గుగులోతు రవి, ఎస్సీ ఎస్టీ బీసీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్ ఆమడ అరుణశ్రీ, దయాకర్, అనిత సోమోజీ, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పి.ఐలుమల్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎస్కే.తాజోద్దీన్, సంబంధిత జిల్లా అధికారులు. విద్యార్థినివిద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అందుబాటులో.. మెరుగైన వైద్యసేవలు..

నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి
గాంధీ డెంటల్ హాస్పిటల్ ప్రారంభం
నవతెలంగాణ-తొర్రూరు

నియోజకవర్గంలోని ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తొర్రూర్ పట్టణంలో గాంధీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని



ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందని, ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఆరోగ్యశ్రీ సేవలను రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. తొర్రూర్ పరిసరాల ప్రాంతాల ప్రజలు సుదీర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలో కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులలో వైద్యుల పాత్ర చాలా గొప్పదన్నారు, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా డీఎం అండ్‌హెచ్ ఓ గుండాల మురళీధర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, హాస్పిటల్ నిర్వాహ కులు, పంతం సురేందర్, దుర్గం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ సూర్య ప్రకాష్
నవతెలంగాణ-బయ్యారం:

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎజెండాగా తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, సమరశీల పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుందని, అందులో భాగంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించుకోవడం కోసం ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో రోజురోజుకు విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోతుందని, ఫుడ్ పాయిజన్ ఘటనలతో విద్యార్థుల బతుకులు తెల్లారుతున్నాయని, హాస్టళ్లో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రూ.ఎనిమిది వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని




విమర్శించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు బానోతు సింహాద్రి, మండల నాయకులు లోకేష్, వినయ్, అఖిల్, తరుణ్, అజయ్, మురళీ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం)
నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ వన్ టౌన్ కమిటీ సభ్యులు గౌనీ వెంకన్న తెలిపారు. శనివారం ఈదులపూసపెల్లి 1వ వార్డు వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటి ంటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌనీ వెంకన్న, పాల్గొని మాట్లాడుతూ ఈదుల పూస పెల్లి ప్రజలు అనేక సమస్యలను సీపీఐ(ఎం) బందం దష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ ఎన్నికలు జరిగి ఐదు సంవత్సరాలు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని విమర్శించారు. ఈదుల పూస పెల్లి పెద్ద గ్రామమైన ఇక్కడ స్మశాన వాటిక లేకపోవడం సిగ్గుచేటన్నారు. సైడ్ కాలువలు శుభ్రపరచే వాటిలో మున్సిపాలిటీ విఫలమైందన్నారు. రోడ్లు సరిగా లేవన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న ఆర్ గ్యారంటీల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, వీటిని అమలు చేయకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శి దుగ్గి లక్ష్మీనారాయణ, పల్ల ప్రభాకర్‌రెడ్డి, పుట్ట సర్వేశ్వర్, బోయిని అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఇంటింటికి సీపీఐ(ఎం) సర్వే..
నవతెలంగాణ-కురవి



బలపాలలో సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపు మేరకు ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇంటింటికి సీపీఐ (ఎం) కార్యక్రమంలో సర్వేలలో అనేక సమస్యలు బయటకు వచ్చాయని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పిట్టల వెంకన్న అన్నారు. సదరన్ సర్టిఫికెట్ ఇచ్చి సంవత్సరాలు గడుస్తుందనినేటి వరకు పింఛన్లు ఇవ్వలేదని, నిరుపేదలకు ఇండ్లు ఇవ్వలేదని, రుణమాఫీ, రైతు బంధు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలు అమలు చేయలేదన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ నాయకులు పిట్టల మోహన్ రావు, చిన్నబోయిన దర్గయ్య, గోపి, శనగ పూరపు వెంకన్న, లింగాల బోయిన లాలయ్య, పిట్టల ఉపేందర్, ఉపేంద్ర, నక్క వెంకటనారి, ఉపేందర్, పండగల రంగయ్య దుస్స అనసూయ, చిట్టూరి కమలమ్మ, ఊరుకొండ శేషమ్మ, సీపీఐ(ఎం) నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లు.. కాంగ్రెస్ నినాదం..
శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు
నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లు అదే కాంగ్రెస్ నినాదమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బీసీ నేత శంతన్ రామరాజు అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభించారు. మెప్మా రీసోర్స్ ప్రతినిధి పత్తిపాక శైలజ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యురాలు రామరాజు మేనకలతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టడం బడుగు, బలహీనవర్గాల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ సారథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీతోనే ఉంటారని ఆకాంక్షించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సైతం ప్రభుత్వ పథకాల అమలును గడపగడపకూ చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో షఫీ, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్న, దొడ్డు రకం ధాన్యానికి బోనస్ చెల్లించాలి
నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం తో పాటు దొడ్డు రకం దాన్యం అమ్ముతున్న రైతులకు బోనస్ వెంటనే చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐకేఎస్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి కొనుగోలు కేంద్రం వద్ద ప్రతినిధి బృందంతో శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం మీద ప్రతి రైతుకు వెంటనే బోనస్ చెల్లించాలని, సుమారుగా 70 శాతం మంది రైతులకు బోనస్ ఎందుకు వెంటనే ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్)జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య రైతాంగం సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈసర్వేలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడతామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప్పలయ్య, చంద్రయ్య, వీరన్న, హతీరామ్, రాజు హరి, మోహన్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
నవతెలంగాణ-గార్ల:



గురుకుల, సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డీపీవో మండల ప్రత్యేక అధికారి జె.హరిప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాల, ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలలో, బీసీ బాలికల వసతి గృహంలో ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మెనూను ఎంపీడీవో మంగమ్మ, డిప్యూటీ తహసిల్దార్ సుధాకర్‌నాయక్ లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల కోసం ప్రభుత్వం ఈ సదుపాయం కల్పిస్తుందని విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని కోరారు. వసతి గృహాల నిర్వాహకులు తప్పని సరిగా మెనూ పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం సిద్ధబోయిన జోగయ్య, వార్డెన్‌లు రాధిక, ఎల్.వీరన్న, హిమబిందు, పంచాయతీ కార్యదర్శి ఎ.కిషన్ నాయక్, ఉపాధ్యాయులు శివ నాయక్, బుచ్చా నాయక్, హనుమంతు, శ్రీను నాయక్, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించాలి
జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు
నవతెలంగాణ-పెద్దవంగర:



విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించాలని జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకే విధమైన డైట్ ప్లాన్ ను ప్రవేశపెట్టారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్ లో ఆయన ఎంపీడీవో వేణుమాధవ్ తో కలిసి నూతన డైట్ మెనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎఈడబ్ల్యూసీఏ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామంలో ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం (ఎఈడబ్ల్యూసీఏ) మండల నూతన కమిటీ ఎంపిక జరిగింది. రాష్ట్ర ప్రతినిధుల బృందం ధనసరి అంజయ్య, చుంచ సారయ్య, కొట్టం సాయిలు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులుగా వాసం కిషెందర్, జనరల్ సెక్రెటరీగా జజ్జరి శివకృష్ణ ఎన్నికైనారు. ఈకార్యక్రమంలో యాప బ్రహ్మయ్య, వజ్జ సుభాష్, పూనెం పూర్ణచందర్, ఈసం నరసింహారావు, సారంగపాణి ఇరుప నారాయణపటేల్‌లు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షులు సంగి రవి

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన బొడ్డు లక్ష్మి అనారోగ్యానికి గురై మరణించగా విషయం తెలుసుకున్న ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి మృతురాలి కుటుంబ సభ్యులను కలిసి, పార్థివదేహాన్ని మోసి పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకుంటామని తెలిపారు. ఆయన వెంట బొజ్జపల్లి శంకరయ్య, సంగి చంద్రయ్య, సంగి అంజయ్య, లింగయ్య, సమ్మయ్య,రవి, సారయ్య, నరసయ్య, కొమురయ్య, పవన్, కళ్యాణ్, అశోక్, సంపత్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

చలితో.. వెన్నులో వణుకు..

నవతెలంగాణ-మల్హర్‌రావు

వారం నుంచి ఉష్ణోగ్రతలు తగ్గిపోతున్నాయి. రాత్రి సైతం 25 డిగ్రీలకు తక్కువకు పడిపోతున్నాయి.వాతావరణ, వాహనాల కాలుష్యం మూలంగా ప్రతి వంద మందిలో 10 మంది శ్వాస సంబంధిత వ్యాధులతో పాటు ముక్కు, చెవి, గొంతు నొప్పి, ఒళ్లు నొప్పులతో బాధ పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. చిన్నారులు, వృద్ధుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో సరైన వ్యాయామం, నడక లేకపోవడం వంటి కారణాలతో మధుమేహం, హైబీపీ బాధితులు పెరుగుతున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి : డాక్టర్ వినయ్ భాస్కర్ తాడిచెర్ల ప్రాథమిక వైద్యాధికారి

వాతావరణ మార్పులు, ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఎక్కువ మంది చర్మ, శ్వాస సంబంధిత వ్యాధులతో పాటు జ్వరం, జలుబు, గొంతు నొప్పులతో బాధపడుతున్నారు. రానున్న రెండు నెలలు వేడినీళ్ల స్నానంతో పాటు, కాచి చల్లార్చిన నీరు తీసుకోవడం శ్రేయస్కరం.సీజనల్ వ్యాధులకు అనుగుణంగా అన్ని రకాల మాత్రలు, ఇంజక్షన్‌లు ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంచాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఆరోగ్య ఉప కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు.



అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన గణపురం

నేత్రపర్వంగా అయ్యప్ప మహాదివ్య పడిపూజ

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సిరికొండ

నవతెలంగాణ-గణపురం

అయ్యప్ప శరణు ఘోషలతో గణపురం మండల కేంద్రం మార్మోగింది. శనివారం కన్నె స్వామి సూర్యదేవర కార్తీక్ స్రవంతి దంపతుల ఆధ్వర్యంలో మహా దివ్య పడిపూజ ఘనంగా నిర్వహించారు. హనుమకొండ అయ్యప్ప దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ పద్మనాభ గురుస్వామి చేతులమీదుగా మహా దివ్య పడిపూజ కార్యక్రమం కొనసాగింది. మహా దివ్య పడిపూజ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇనుగుర్తికి చెందిన భజన మండలి ఆధ్వర్యంలో భక్తి పాటలను ఆలపించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్షతోపాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని సూర్య దేవర కార్తీక్, స్రవంతి దంపతులు నిర్వహించారు. మహా దివ్య పడిపూజలో అన్ని కుటీరాల గురు స్వాములు, అయ్యప్ప మలదరణ భక్తులు పాల్గొన్నారు.

మహాదివ్య పడిపూజలో పాల్గొన్న, ఎమ్మెల్సీ సిరికొండ

మహా దివ్య పడిపూజ కార్యక్రమంలో శాసనమండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కార్యక్రమ నిర్వాహకులు సూర్యదేవర కార్తీక్ స్రవంతి దంపతులు వారిని ఘనంగా సన్మానించారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధికరించాలి

టీపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు హాట్కార్ సమ్మయ్య

నవతెలంగాణ-ములుగు

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధికరించి, కనీస వేతనం చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు హాట్కార్ సమ్మయ్య డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పాల ఉప్పస్వామి ఆధ్వర్యంలో శనివారం సందర్శించి జిల్లా నాయకత్వం మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీటీఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు హాట్కార్ సమ్మయ్య మాట్లాడుతూ 15ఏండ్లుగా విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి కనీస వేతనాలు చేయకపోవడం అన్యాయమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలో ఉన్నప్పుడు అధికారంలోకి రాగానే సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి, కనీస వేతనాలు చెల్లిస్తామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు రాందేవ్, సాంబయ్య, ములుగు మండల కమిటీ అధ్యక్షులు వైనాల స్వామి, బద్రునాయక్ పాల్గొన్నారు.



మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి, గౌరవ అధ్యక్షుల నియామకం

నవతెలంగాణ-ములుగు

మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు, గౌరవ అధ్యక్షుల బండి రాజు లను ముదిరాజ్‌లు నియామించి, నియామక పత్రాలు రాష్ట్ర కమిటీ శనివారం అందజేశారు. మెపా" (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర) రాష్ట్ర కార్యాలయం హన్మకొండ'లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ములుగు జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ ను,గౌరవ అధ్యక్షులు గా బండి రాజు ముదిరాజ్ లను రాష్ట్ర కమిటీ కార్యవర్గం సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్‌లు ఎన్నిక చేసారు. అనంతరం రాష్ట్ర కమిటీ చేతుల మీదుగా నాగరాజు,రాజులకు నియామకపత్రం అందజేశారు. నూతనంగా ఎన్నికైన కుక్కల నాగరాజు ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్‌లు మాట్లాడుతూ ములుగు జిల్లాలో అన్ని మండల కమిటీలు ఏర్పాటు చేస్తానని, జాతి అభివృద్ధి, ఐక్యత కోసం, రిజర్వేషన్ సాధన కోసం కషి చేస్తామని తతెలిపారు.కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు,ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ,హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సంకెళ్ళ శ్రీధర్,జిల్లా నాయకులు ఆళ్ళ నరేష్ ముదిరాజ్,బండి రామ్,సింగారపు రామ కష్ణ ,దండు చిరంజీవి, నీరటి రాజు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 29 పున: సమీక్షించాలి

ఉత్తర తెలంగాణ మాలమహానాడు అధ్యక్షుడు పీక కిరణ్

నవతెలంగాణ-మహదేవపూర్



జీవో నెంబర్ 29ని పున:సమీ క్షించాలని మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు.శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ఈ జీవో వల్ల ఉద్యోగ నియమకాల్లో ఎస్సీ,ఎస్టీ, బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర సమీక్షించి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూర్చేలా నియామకాలు చేపట్టాలని పీక కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

విద్య, వైద్యం రంగాలకు అధిక ప్రాధాన్యం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ తెలిపారు. శనివారం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దిద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి అసంక్రమిత వ్యాధుల కేంద్రం, ఈసీజీ కేంద్రం, 13 కోట్లతో నిర్మించనున్న నాలుగు అంతస్థుల భవన నిర్మాణ భవనానికి శంకుస్థాపన చేసి మొగుళ్లపల్లికి చెందిన అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించమని హెచ్చరించారు. ఈ ప్రాంతం పరిశ్రమల ప్రాంతమని మంథని, పెద్దపల్లితో పాటు సమీప రాష్ట్రాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వైద్య సేవలకు వస్తుంటారని మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మారుమూల ప్రాంతాలున్న ఈ జిల్లాలో వైద్య సేవల్లో ఏదేని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వైద్య సిబ్బంది అన్ని వేళల్లో అందుబాటులో అప్రమత్తంగా ఉంటూ నిరంతర వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లాకు 2ప్రాథమిక, 2 కమ్యూనిటీ ఆసుపత్రులు మంజూరు చేస్తామని తెలిపారు.ప్రభుత్వం చెప్పింది చేస్తుందని కట్టుకథలు చెప్పే పరిస్థితి లేదని అని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు ఉన్న ఏరియా అని ఈ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రాథమిక వైద్య, ఆయుష్ కానీ ఎలాంటి ఇబ్బంది రాకుండా వైద్య సేవలు అందించాలని తెలిపారు. అసంక్రామిత వ్యాధుల సేవలపై క్రమం తప్పక రిపోర్టులు అందజేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లా, మండల కేంద్రంలో ఎన్సీపీ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 400 వందల సబ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 130 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెరుగైన సేవలు అందించేందుకు 8 వేల మంది వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేశామని, ఇటీవల 441 సర్జన్లను, ఫుడ్ ఇన్స్పెక్టర్.పోస్టు లు భర్తీ చేసినట్లు స్పష్టం చేశారు. లోపాలు సరిచేసుకుని ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఆసుపత్రులకు సౌకర్యాలు, డ్రగ్స్ ఎక్విప్మెంట్ కొరత రాకుండా ఇస్తామని తెలిపారు. ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని తెలిపారు.స్టోర్ ఎల్లపుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ అందుబాటులో లేవన్న అంశం రావొద్దని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వైద్య సేవలపై ఫిర్యాదులు ఉన్నాయని సరిచేసుకోవాల్సిన బాధ్యత మీ పై ఉందని మంత్రి పేర్కొన్నారు. సేవలకు వచ్చే వారు పేషెంట్స్ కాదని మన కస్టమర్స్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 22 సెంట్రల్ మెడికల్ స్టోర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో ఎమ్మారై సేవలు అందుబాటులో తేవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సింగరేణి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా వైద్యాధికారి, డాక్టర్ మధుసూదన్ సూపరింటెండెంట్ కోడూరి నవీన్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

గణపురం : రాష్ట్రవ్యాప్తంగా నాణ్యత ప్రమాణాలు ఉండాలని, యూనిఫామ్‌గా ఉండేలా అన్ని హాస్టల్స్ ఒకే విధమైన ఆహారం అందజేసే డైట్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. శనివారం గణపురం మండలం గాంధీనగర్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్‌ఖరేతో కలిసి నూతన డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉంటున్న విద్యార్థినిలకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, రాష్ట్ర ప్రజల ఆరోగ్యం బాగుండాలని అనేక కార్యక్రమాలు చేపడతున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ యావత్ రాష్ట్రంలో అన్ని గురుకులాలు, సంక్షేమ హాస్టల్లో పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు డైట్‌ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు. పిల్లలు ఎదగాలి, శారీరకంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 40శాతం డైట్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. నెలకు ఆరుసార్లు మాంసాహారంతో కూడిన ఆహారంతో పాటు మెనూలో మార్పు తీసుకురావాలని 10ఏండ్ల తర్వాత 40శాతం డైట్ చార్జీలు, 200శాతం కాస్మొటిక్ చార్జీలును ప్రభుత్వం పెంచినట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా డైట్ చార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కాస్మోటిక్ చార్జీలను రెండు వందల శాతం పెంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థుల తరుపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఆర్డీవో మంగీలాల్ పాల్గొన్నారు.

మహాదివ్య పడిపూజకు ఎమ్మెల్యే జీఎస్సార్ హాజరు

మండలం కేంద్రంలో శనివారం సూర్యదేవర కార్తీక్. స్రవంతి ఆధ్వర్యంలో మహా దివ్య పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు 40రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఉంటారని మహాదివ్య పడిపూజ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-చిట్యాల



ప్రభుత్వ గురుకుల వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల రాష్ట్రంలోని గురుకులాల విద్యార్థులకు సంబంధించిన డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం హర్షనీయమన్నారు. పెరిగిన కాస్మోటిక్స్ చార్జీలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. శనివారం మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతిగృహంలో (వెలుగు) పాఠశాలలో స్టేట్ వైడ్ కామన్ మెనూ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విద్యార్థినిలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంతో చదివి తమ తల్లిదండ్రులు కన్న కలల్ని సహకారం చేస్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఎమ్మెల్యేను అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలను ఉద్దేశించి ఎమ్మెల్యే విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బిక్షపతి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లామండల అధ్యక్ష కార్యదర్శులు గూట్ల తిరుపతి, మధువంశీకృష్ణ, దొడ్డికిష్టయ్య, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, బుర్ర లక్ష్మణ్‌గౌడ్, గడ్డం కొమురయ్య మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, బొట్ల రవి, అనిల్ తిరుపతి గంగాధర రవీందర్, ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అరటిపండ్లలో నాణ్యతపై ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించిన ఎమ్మెల్యే

గురుకులంలో విద్యార్థులకు అందించే కూరగాయలు, అరటిపళ్లు, భోజనశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థులకు అందజేసే అరటిపండ్లను ఎమ్మెల్యే గమనించి ఈ పండ్లు నాణ్యతగా లేవని, ఇలాంటి పండ్లు తింటే విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లకు చెప్పడం లేదా అని ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. నాణ్యమైన పండ్లను అందించాలని సూచించారు. ప్రతిరోజు విద్యార్థులకు అందించే మెనూ తప్పనిసరిగా సంబంధిత ఉపాధ్యాయులు పరిశీలించడంతో పాటు వారు కూడా భోజనం చేయాలన్నారు.

మల్హర్‌రావు : తాడిచెర్ల మండల కేంద్రలంటని ఎస్సి,ఎస్టీ,బిసి వసతి గృహంలో శనివారం తహశీల్దార్ రవికుమార్, ఎంపిడిఓ శ్యాంసుందర్, వైద్యాధికారి వినయ్‌భాస్కర్, నూతన డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వసతిగృహంలో ఉంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకొని బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్ వినోద్, ఉపాధ్యాయులు వనిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండల కేంద్రంలోని గిరిజన బాలికల హాస్టల్‌ను ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు సందర్శించారు. నూతన డైట్ మెనూ చార్ట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నూతన కామన్ డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం వంట గదిని పరిశీలించి వంటగదిలో పరిశుభ్రతను పాటించాలని, వంట పాత్రలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. వారి వెంట హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, బ్రాహ్మణపెల్లి పంచాయతీ కార్యదర్శి సరిత, తదితరులు ఉన్నారు.

రేగొండ : మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో తహసిల్దార్ శ్వేతారావు గురుకులాన్ని సందర్శించి, కామన్‌డైట్ మెనూ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల పాఠశాలలో ఒకే రకమైన పౌష్టిక ఆహారాన్ని అందించడానికి మెస్ చార్జీలను పెంచిందని తెలిపారు. గురుకుల పాఠశాలలోని తల్లిదండ్రులు విరాళాలను సేకరించి లైబ్రరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిని శైలజ , ఉమ్మడి వరంగల్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయ రీజనల్ కోఆర్డినేటర్ మోతె రాజ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలబోజు వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపల్ చేను రాజేందర్ వార్డెన్ మానస, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు

ఐటిడిఏపిఓ చిత్రమిశ్రా

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హాస్టల్ విద్యార్థుల నూతన మెనూ విధానాన్ని ఐటిడిఏపిఓ చిత్రమిస్రా శనివారం పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఆశ్రమ పాఠశాలలో సంక్షేమ హాస్టల్‌లో చదువుకునే విద్యార్థులకు పౌష్టికారమైన ఆహారాన్ని అందించేందుకు విద్యార్థుల మధ్య తారతమ్యాలు లేకుండా ప్రభుత్వ నూతన మెనూ విధానాన్ని తీసుకొచ్చింది. విద్యార్థులకు డైట్ చార్జీలను పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఐటీడీఏ పరిధిలోని గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో నూతన మెనూ విధానాన్ని ప్రారంభించారు. ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వ 45రూపాయల చొప్పున ఖర్చు చేయనుంది. ఎస్ఎస్సి విద్యార్థులకు 1510 రూపాయలను పెంచింది. నాలుగు వారాల్లో వారానికి ఒక విధంగా పౌష్టికాహారం అందించేటట్లు మెనూలో పేర్కొన్నారు. మండలంలోని చిన్నబోయినపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల మండల కేంద్రంలోని తాళ్లగడ్డ ప్రాంతంలో గల బాలికల ఆశ్రమ పాఠశాలతో పాటు చల్పాక కన్నాయిగూడెం ఆశ్రమ పాఠశాలలో నూతన మెనూ విధానం ప్రారంభమైంది. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశాలు ఏర్పాటు చేసి నూతన విధానం పెంపుపై వారి తల్లిదండ్రులకు అవగాహనపరిచారు. సందర్భంగా పరిశీలనకు వెళ్ళిన ఐటీడీఏపీఓ కు పాఠశాలల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాలలో నూతనంగా అవలంబిస్తున్న మెనూ పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కొద్దిసేపు చర్చించారు. ఐటిడిఏ విద్యాశాఖ అధికారులు తరచు ఆశ్రమ పాఠశాలలను పరిశీలించాలని తెలిపారు. పిఓ వెంట ఐటిడిఏ స్టాటిస్టికల్ అధికారి రాజకుమార్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సుగుణ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

నవతెలంగాణ -తాడ్వాయి

రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ హాస్టల్లో ప్రతిష్టాత్మకంగా ఒకే విధమైన డైట్ ప్లాన్ ను ప్రవేశపెట్టింది. అందులో భాగంగా శనివారం మండలంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో, వసతి గృహాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రారంభోత్సవాలు చేశారు. అందులో భాగంగా బయ్యక్కపేట్ ఆశ్రమ పాఠశాలలో స్థానిక తహసిల్దార్ బాధ గిరిబాబు, తాడ్వాయి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, కాటాపూర్ ప్రభుత్వ బాలుర వసతి గహంలో ఐబిడిఈ సదయ్య, మేడారం ఇంగ్లీష్ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలలో వ్యవసాయ శాఖ అధికారి నల్లెల శ్రీధర్, కొడిశల ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల లో ఐబీఏఈ మమత, ఊరట్టం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నార్లాపూర్ పిజీ హెచ్‌ఎం విద్యాసాగర్, కాల్వపెల్లి ఆశ్రమ పాఠశాలలో లక్నవరం డి ఈ శ్రీనివాస్ లు ఆశ్రమ గిరిజన పాఠశాలలో కామన్ డైట్ ప్లాన్ ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమును సందర్శించి కూరగాయలు, సరుకులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. సన్న బియ్యం, పాల నాణ్యత తనిఖీ చేశారు. విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న యూనిఫాంలు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లను పరిశీలించారు. లైబ్రరీలో అందుబాటులోంచిన పుస్తకాలను హెల్త్‌కేర్ రూములను సదుపాయాలను ఔషధాలను తనిఖీ చేసి సంతప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి వారు స్థానిక తహసిల్దార్ గిరిబాబు, ఎంఈఓ రేగ కేశవరావు, ఎంపీడీవో లు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'కస్తూర్భా'లో స్నానానికి చన్నీళ్లే దిక్కు?

అవస్థలు పడుతున్న బాలికలు

పట్టించుకోని ఉన్నతాధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని దుబ్బపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కస్తూరిబ్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో చలికి కప్పుకోవడానికి దుబ్బట్లు,ఆట వస్తువులు, ఇంటర్ విద్యార్థులకు బోధించే అధ్యాపకుల కొరత, స్నానానికి చల్లని నీళ్లే దిక్కు తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఉన్నతాధి కారులు చోద్యం చూస్తున్నారే పరిస్కారం చేయడం లేదని పాఠశాలలో ఉన్న 250మంది బాలికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించు కోవడం లేదని అసహనం వ్యక్తం చేస్తు న్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు పట్టించుకొని తమ సమస్యలు తీర్చాలని వేడుకొంటున్నారు.

కష్టాల్లో కస్తూర్భా పాఠశాల..

అసలే శీతాకాలం ఇందుకు తోడుగా రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతలకు ఎముకలు కొరికే చలి తీవ్రత పెరిగింది.పగటిపూట సైతం ఉన్ని దుస్తులు ధరించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో కాస్తూర్భా గాంధీ ఆశ్రమ బాలికల పాఠశాల, తాడిచెర్ల ఎస్టీ,బిసి వసతి గహల్లో విద్యార్థులు వణికి పోతున్నారు.అసౌకర్యాల మధ్య అనేక ఇబ్బందులతో కాలం వెళ్లదీస్తూ వస్తున్నారు. విద్యార్థులు స్నానానికి చల్నీల్లే దిక్కవడంతో అనీటితో స్నానం చేస్తూ గజగజ వణుకుతూ స్నానం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కాస్తూర్భా ఆశ్రమ పాఠశాలలో మొత్తం 250 మంది బాలికలు ఉండడంతో అందరూ ఒకేసారి స్నానం చేయడం కుదరదు.దీంతో పలు విద్యార్థినీలు వేగువ జామున 5 గంటలకే లేచి స్నానం చేస్తుంటారు. పెరిగిన చాలితో బాలికలు వణుకుతున్నారు.నిత్యం చలి నీళ్ల స్నానం చేయడంతో జలుబు,దగ్గు,జ్వరం వంటి రోగాల బారిన పడుతున్నారు.

నవతెలంగాణ పరిశీలనలో..

శుక్రవారం నవ తెలంగాణ పరిశీలన చేయగా పాఠశాలలో బాలికలకు కప్పుకోవడానికి దుబ్బట్లు లేవు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంకా అధ్యాపకులను నియమించకపోవడం,పాటశాలలో ఆవరణలో మిషన్ నీరు లికెజై అపరిశుభ్రత, సోలార్ హీటర్లు చెడిపోయి కనిపించాయి.ఆగస్టు 15న నూతన సోలార్ హీటర్లు పెట్టిన నేపథ్యంలో ఒక్కరోజు మాత్రమే పని చేసినట్లుగా, ఆ తర్వాత నుంచి పని చేయడం లేదని విద్యార్థులు, ఉపాధ్యాయులు చెప్పారు.

ఉన్నతాధికారుల దష్టికి తీసుకపోయాం : మహేశ్వరి పాఠశాల ఎస్ఓ

పాఠశాలలో సోలార్ హిటర్లు చెడిపోయాయి మరమ్మతులు చేయించాలని ఉన్నతాధికారులకు నివేధించగా త్వరలోనే సోలార్ హీటర్లు మరమ్మతులతో పాటు బాలికలకు దుప్పట్లు అందజేస్తామని ఉన్నతాధికారులు తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు సిఆర్టీ హిందీ, సీఆర్టీ ఇంగ్లిష్,సీఆర్టీ సోషల్ స్టడీస్, పిజిసిఆర్లో నర్సింగ్ బోధించడానికి గెస్ట్‌లెక్షర్స్, బిఎస్సి నర్సింగ్,పాఠశాలలో ఇంగ్లీష్, హిందీ, సోషల్ బోధించాడనికి ఉపాధ్యాయుల కోసం దరఖాస్తులు స్వీకరించాం.

ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం

సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్

నవతెలంగాణ-టేకుమట్ల

సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన టేకుమట్ల మండల కేంద్రంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతులకు, వికలాంగులు, వృద్ధులకు మొండిచేయి చూపిందని, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న 2500ను వెంటనే అమలు చేసి మహిళలకు న్యాయం చేయాలన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ - రాయపర్తి



మండలంలోని పెర్కవేడు గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శనివారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అర్మనపెల్లి రంజిత్ రావు 50 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజల కోసం ఏదైనా సేవ చేయాలనే సంకల్పంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజాసేవ కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు రానున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిన్నాల తారాశ్రీ రాజబాబు, బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాజునాయక్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆకుల సమ్మయ్య, మండల నాయకులు భాషబోయిన సుధాకర్, మాజీ రైతు బంధు అధ్యక్షుడు చిన్నాల యాదగిరి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ.అంజద్ పాషా, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ నిమ్మల రాజు, మాజీ యూత్ అధ్యక్షుడు పుట్ట అశోక్, గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ.రఫీ, పబ్బాల సాయిలు, సల్ల సోమయ్య తదితరుల పాల్గొన్నారు.

మహబూబాబాద్

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ద్రోహి

ఉక్కు పరిశ్రమ సాధన కోసం ఉద్యమిస్తాం

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014 పార్లమెంట్‌లో ఆమోదించబడి హక్కుగా చట్టం చేయబడిన బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపించకుండా దశాబ్ద కాలంలో నాన్చివేత ధోరణితో వ్యవహరించిన మోడీ సర్కార్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ పార్లమెంట్‌లో రాత పూర్వకంగా ఉక్కు పరిశ్రమను ఏర్పాటు సాధ్యం కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం విభజన చట్టాన్ని అపహాస్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి అన్నారు. కిషన్ రెడ్డిని తెలంగాణ ప్రజలు ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే తెలంగాణ ప్రజల భిక్షతో కేంద్రమంత్రి అయి తెలంగాణ ద్రోహిగా మారాడన్నారు. బయ్యారం ఉక్కు తెలంగాణ హక్కు అని సీపీఐ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రజా పోరు పాదయాత్ర నిర్వహించడం, బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం ఆందోళనలు సీపీఐ ఆధ్వర్యంలో చేశామని, బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం త్వరలో మా కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

పౌష్టి కాహారంతోనే మనోవికాసం



నవతెలంగాణ-కొత్తగూడ

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో డైట్ చార్జీలు పెంచినందుకు గాను శనివారం పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో డైట్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు చికెన్‌తో వడ్డించారు. కళాశాల విద్యార్థుల డైట్ చార్జీలు 40 శాతం అనగా ఒక్కొక్కరికి నెలకు రూ.1500 నుండి రూ.2100 పెరిగినాయని, ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన మండల విద్యా శాఖాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కొత్త మెనూ ప్రకారం సంపూర్ణ పౌష్టికాహారం పథకం వినియోగించుకుంటూ విద్యార్థులు మనో వికాసం పొందాలని సూచించారు. విద్యలో తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వార్డెన్ కరుణాకర్, ఎఎన్ ఎం కౌసల్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దవంగర:

మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన చింతల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు పాలకుర్తి యాదగిరి రావు శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ చింతల భాస్కర్, పులిగిల్ల పూర్ణ చందర్, కొండ సతీష్, పులిగిల్ల సుమన్, చింతల చంద్రయ్య, సబ్బుల ఉప్పలయ్య, నర్సయ్య, ఏదునూరి కొమురయ్య, గోపి, వెంకటయ్య, సోమ నర్సయ్య తదితరులు ఉన్నారు.



బాలికలు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలి

గురుకుల బాలికలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ - నెక్కొండ

బాలికలు ఆత్మస్థైర్యంతో విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తెలంగాణ వ్యవసాయ అధికార సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్, జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ విద్యార్థినిలకు సూచించారు. నెక్కొండలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం వరంగల్ యూనియన్ తరపున ఐదవ తరగతి 80 మంది విద్యార్థులకు దుప్పట్లను వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర కోశాధికారి రవీందర్, జిల్లా



కోశాధికారి కృష్ణారెడ్డి, దేవేందర్ రెడ్డి, తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తో కలిసి అనురాధ పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ అనురాధ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం తరపున అనేక కార్యక్రమాలు ఉద్యోగస్తుల యోగక్షేమాలతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలు చేపట్టడంలో భాగంగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే వసతులతో పాటు సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని లక్ష్యం దిశగా ముందుకు సాగాలన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో వ్యవసాయ అధికార సంఘం సభ్యులు పాల్గొనడం అభినందనీయమన్నారు. దుప్పట్లు పంపిణీతో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ మమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ - నెక్కొండ



నెక్కొండ మండలంలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంజూరైన రూ. 53.06 లక్షల చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం పంపిణీ చేసినట్లు తహసీల్దార్ రాజ్ కుమార్ తెలిపారు. 52 కళ్యాణ లక్ష్మి చెక్కులను, షాది ముబారక్ ఒక చెక్కును పంపిణీ చేసినట్లు చెప్పారు. కళ్యాణ లక్ష్మి చెక్కు అందుకున్న వన ప్రేమికుడు నల్గొండ సమ్మయ్య దంపతులు వర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే, తాహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రైల్వే టికెట్ కౌంటర్‌లో.. గుర్తు తెలియని వ్యక్తి హల్చల్..

టికెట్ కట్ట దొంగిలించగా ప్రయాణికులు పట్టుకొని దేహశుద్ధి

నవతెలంగాణ - నెక్కొండ

నెక్కొండ రైల్వే స్టేషన్‌లో మద్యం మత్తులో ఉన్న యువకుడు రైల్వే స్టేషన్‌లోని టికెట్ కౌంటర్ వద్ద హల్చల్ చేశాడు. టికెట్ కౌంటర్ వద్ద లోనికి చెయ్యి పెట్టి టికెట్లకై వినియోగించే కట్టలను ఎత్తుకెళ్తుండగా ప్రయాణికులు అడ్డగించారు. మద్యం మత్తులో ఉన్న యువకుడు అడ్డుకున్న ప్రయాణికులపై దాడికి దిగగా అప్రమత్తంగా యువకుడిని పట్టుకొని ఫ్లాట్‌ఫాం వంతెనకు కట్టేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై మహేందర్ యువకుడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించి వదిలేశారు.

సార్టెడ్ సేమెన్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మండల పశు వైద్యాధికారి కె.రాజు

నవతెలంగాణ - పర్వతగిరి

పశువుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ కె.రాజు సూచించారు. పర్వతగిరి మండలం చెరువుకొమ్ము తండా గ్రామంలో శనివారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 104 పశువులు రాగా 53 ఎదకు రాని పశువులకు, 32 దూడలకు నట్టల నివారణ మందులు, 9 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. ఈశిబిరంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ కె.రఘువీర్, గోపాలమిత్రలు బి.లక్ష్మయ్య, డి.కుమారస్వామి, పి.వెంకటేశ్వర్లు, టి.ఉపేందర్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి వంద కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మునుకుంట్ల రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబానికి కాకతీయ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఆకుటుంబానికి వారికి వంతు సాయం అందించారు.

ఆర్మీ జవాన్ రమేష్‌నాయక్‌కు పెద్ది నివాళి

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని కోమటిపల్లి తండాకి చెందిన సీఆర్‌పీఎఫ్ ఆర్మీ జవాన్ గుగులోతు రమేష్ నాయక్ చత్తీస్‌ఘడ్‌లో విధులు నిర్వర్తిస్తూ, గుండెపోటుతో మరణించిన విషయం విధితమే. జవాన్ మతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ఒడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలతోపాటు పార్టీ నాయకులు ఉన్నారు.

రమేష్ కుటుంబానికి ఇనుగాల పరామర్శ

నవతెలంగాణ-సంగెం



కాంగ్రెస్ మండల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపెల్లి రమేష్ తల్లి మెట్టుపల్లి స్వరూప ఇటీవల మరణించారు. శనివారం మండలానికి వచ్చిన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి రమేష్ స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చి, ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, అధికార ప్రతినిధి జనగాం రమేష్, నాయకులు ఆగపాటిరాజు, ఇండ్ల రవికుమార్, అచ్చ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి నాయకుల పరామర్శ..

ఆర్థికసాయం అందజేత..

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ బొట్ల కనకరాజు తల్లి బొట్ల ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, ఎఎంసీ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్‌రావు, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, వర్ధినేని సతీష్‌రావు, జూలపెల్లి సురేందర్ రావు, మండ రవి, జంగ సాంబయ్య, పోకల శంకర్, గొడుగు రమేష్, రావుల రాజు, జిల్లా శ్రీనివాస్, బొట్ల వీరస్వామి, వెంకటేశ్వర్లు కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | డిసెంబర్ 15, 2024 | www.navatelangana.com

ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా చిరంజీవి

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని కామారం గ్రామానికి చెందిన తక్కెళ్ళపల్లి చిరంజీవిని హనుమకొండ జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడిగా శనివారం కామారం గ్రామంలో జరిగిన సంఘ ఎన్నికల్లో ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బండి సారంగపాణి తెలిపారు. ఈ సందర్భంగా సారంగపాణి నియామక పత్రాన్ని చిరంజీవిని అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన సంఘ సభ్యులకు ఎల్లవేళలా సేవకుడిగా ఉంటానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి బండి సారంగపాణి, భయ్యా స్వామి, బాసబోయిన సాగర్ లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

కుర్మ శ్రీమతికి డాక్టరేట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



క్యాన్సర్ కణాల మందు లపై విజయవంతంగా పరిశోధన చేసినందుకు కుర్మ శ్రీమతికి పిహెచ్‌డి డిగ్రీ ప్రధానం చేశారు. హైదరాబాద్ ద్వారా డిగ్రీని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.రవీందర్, చైతన్య హైదరాబాద్ వారు తెలిపారు. శుక్రవారం ఇక్కడ ఒక ప్రెస్ నోట్ లో, రిజిస్ట్రార్ మాట్లాడుతు రసాయనశాస్త్ర రిసెర్చ్ స్కాలర్ కె.శ్రీమతి తన పిహెచ్‌డి థీసిస్ ని 'క్వినాక్సాలిన్ డిజైన్, సింథసిస్ లింక్డ్ ఫైవ్‌మెంబర్డ్ హెటెరో సైకిల్స్ మరియు వాటి బయోలాజికల్ ఎవాల్యుయేషన్' పేరుతోసమర్పించారని తెలిపారు. ఆమె తన పరిశోధన పనిని డాక్టర్ బి.శ్రీనివాస్, ప్రొఫెసర్, ఆఫ్ కెమిస్ట్రీ విభాగం చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్శిటీ) హైదరాబాద్ వారి పర్యవేక్షణలో కొన సాగించారు. మూడు క్యాన్సర్ కణ తంతువులను నిర్మూలించే మందుల అన్వేషణ లో వారి ఇన్విట్రో యాంటీ క్యాన్సర్ చర్య కోసం సమ్మేళనాలనుసంశ్లేషణ చేశారు. కార్యాచరణ ఫలితాలు ప్రామాణిక ఔషధం ఎర్లోటినిబ్ కంటే ఈ నూతన సమ్మేళనాలు మరింత శక్తివంతమైన కార్యాచరణను చూపించాయని సగర్వంగా తెలిపారు.

ఈ సందర్భంగా ఆమెకు పిహెచ్‌డి లభించడం పట్ల ప్రొఫెసర్ సుందర్ రామ్, ప్రొఫెసర్ క్రిస్టోఫర్ ప్రొఫెసర్ బి. శ్రీనివాస్, ప్రొఫెసర్ నర్సింహ, ప్రొఫెసర్ జగదీష్, ఆమె కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

బయ్యారం ఉక్కుపరిశ్రమపై బీజేపీ మోసం

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బయ్యారం ఉక్కుపరిశ్రమ పై తెలంగాణ కు బీజేపీ మోసం చేస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు.శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ఉమ్మడి జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర సమితి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏపీ పునర్విభజన చట్టాన్ని అమలు చేయకుండా కుంటి సాకులు చెబుతున్నదన్నారు. బయ్యారం ఉక్కు తెలంగాణ హక్కు అంటూ మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రజలు ఉద్యమించారని గుర్తు చేశారు. 2014లో 36 వేల కోట్లతో ప్రభుత్వ రంగ సంస్థ అయిన సేల్ ఆధ్వర్యంలో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పుతామని నాడు పునర్విభజన చట్టంలో పొందుపరచడం జరిగిందని చెప్పారు.

ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని పార్టీ జిల్లా కార్యదర్శులు బి. విజయ సారథి, రాజారెడ్డి, కర్రె బిక్షపతి, మేకల రవి, కె. రాజ్ కుమార్, తోట మల్లికార్జున రావు, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, షేక్ బాష్ మియా, ఆదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమించి రోడ్లపైనే వ్యాపారం







నవతెలంగాణ-పాలకుర్తి

వ్యాపార రంగంలో అభివద్ధి చెందుతున్న నియోజకవర్గ కేంద్రం పాలకుర్తి ని టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేయాలన్న లక్ష్యంతో పాలకుర్తి రాజీవ్ చౌరస్తా నుండి నాలుగు వైపులా కిలోమీటర్ మేరా విస్తరణను పూర్తి చేశారు. 100 ఫీట్లరోడ్డు విస్తరణ నిర్మాణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఫుట్ పాత్ నిర్మాణం, డివైడర్ నిర్మాణాన్ని చేపట్టారు. రోడ్డు విస్తరణతో రాజీవ్ చౌరస్తా నుండి నాలుగు వైపులా రోడ్ల నిర్మాణానికి మహర్దశ కలిగింది. విస్తరణ పనులు పూర్తయిన వెంటనే వ్యాపారస్తులు యధేచ్ఛగా అండర్ డ్రైనేజీని ఆక్రమించు కోవడంతో పాటు ఫుట్‌పాత్‌లను సైతం ఆక్రమించుకొని వ్యాపారాలను రోడ్లపైనే నిర్వహిస్తున్నారు. షాపుల ముందు రోడ్లపై, ఫుట్ పాత్ ల పై చిరు వ్యాపారులు పానీ పూరి, పండ్లు, జ్యూస్ పాయింట్లు ఏర్పాటు చేసుకునేందుకు వ్యాపారస్తుల అనుమతులు తీసుకుని రోజుకు 300అడ్డా కిరాయి చెల్లిస్తున్నారు. ఒక్కొక్క వ్యాపారస్తులు చిరు వ్యాపారస్తుల వద్ద ఏడాదికి లక్షల కిరాయి వసూలు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. వ్యాపారస్తులతోపాటు చిరు వ్యాపారస్తులు ఫుడ్ పాత్ లను ఆక్రమించుకోవడం,రోడ్లపైనే వ్యాపారం నిర్వహించడం, బోర్డులు ఏర్పాటు చేసుకోవడంతో వాహనదారులు తమ వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు పోలీసులు వేస్తున్న జరిమానాలకు బలవుతున్నారు. వాహనాలను రిపేరు చేసే మెకానిక్‌లు , ఆయిల్ ఇంజన్లను, జనరేటర్ లను రిపేరు చేసేందుకు రోడ్లను ఆక్రమించుకుంటున్నారు.

పాలకుర్తిని అభివృద్ధి చేసి రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టడంతో విస్తరణ జరిగిన రోడ్లన్నీ ఇరుకుగానే మారాయి. ఫుట్‌పాత్‌లు దాటి రోడ్లపై వ్యాపారాలు నిర్వహించవద్దని పోలీసులు, గ్రామపంచాయతీ అధికారులు ఆదేశించినప్పటికీ వ్యాపారస్తులు వారి ఆదేశాలను తుంగలో తొక్కారు. పోలీసుల ఆదేశాలను వ్యాపారస్తులు బేఖతరు చే యడంతో వాహనదారులు తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. రాజీవ్ చౌరస్తాలో ఫుట్ పాత్ ల ను, రోడ్లను ఆక్రమించుకొని కొంతమంది వ్యా పారస్తులు యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెంతన ట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా పోలీసులు, జీపీ అధికారులు స్పందించి రోడ్లపై వ్యాపారం నిర్వహించే వారిపై చర్యలు తీసుకొని ఫుట్‌పాత్‌లను ఖాళీ చేయించాలని కోరుచున్నారు.

ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని వ్యాపారం చేస్తే చర్యలు తప్పవు : ఎస్సై పవన్ కుమార్

ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని రోడ్లపై వ్యాపారం చేస్తే చర్యలు తప్పవని పాలకుర్తి ఎస్సై దూలం పవన్‌కుమార్ వ్యాపారస్తులను హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ పాలకుర్తిలో వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమించుకొని వ్యాపారం నిర్వహించడంతో వాహనదారులు తమ వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు. ఫుట్ పాత్ లను ఆక్రమించుకోవడం నేరమని ఆయన స్పష్టం చేశారు. ఫుట్ పాత్ లను ఆక్రమించుకున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

రెండు రోజుల్లో ఫుట్ పాత్ లను ఖాళీ చేయాలని ఆదేశించారు. వాహనాలను రోడ్లపైనే పార్కింగ్ చేస్తే వాహనదారులతోపాటు షాపు యజమానులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

గురుకులాలపై తల్లిదండ్రులు అపోహాలు పెట్టుకోవద్దు

విద్యార్థులు బాధ్యతగా చదువుకోవాలి

డైట్ కాస్మెటిక్ చార్జీల పెంపుతో రూ.470 కోట్ల అదనపు భారం

బయోడైవర్సిటీ ఆఫ్ జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ సుభద్ర దేవి

నవతెలంగాణ-శాయంపేట





ప్రభుత్వ గురుకులాల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య, నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందజేస్తుందని, తల్లిదండ్రులు గురుకులాలపై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని బయోడైవర్సిటీ ఆఫ్ జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ వీవీఎల్.సుభద్ర దేవి అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం డైట్ చార్జీల పెరుగుదల ప్రారంభ కార్యక్రమాలు ప్రిన్సిపాల్‌లు రేవతి, రజని అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా జీహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ సుభద్ర దేవి, డిస్ట్రిక్ట్ బాయిలర్ ఇన్స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాలను తనిఖీ చేయగా అహ్లాదకర వాతావరణం కనిపించిందన్నారు. 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మెటిక్ ఛార్జీలు పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల మంది విద్యార్థులకు రూ.470 కోట్ల అదనపు భారం ప్రభుత్వంపై పడనుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యార్థులే దేశ భవిష్యత్తు అని ఖర్చు పెడుతున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు కూడా బాధ్యతగా చదువుకోని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ ద్వారా ఎప్పుడైనా తనిఖీలు చేయవచ్చని, దానిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

సెల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు మైమ్ ప్రదర్శన ద్వారా కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శించారని వారిని అభినందించారు. తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ పాఠశాలను గతంలో తనిఖీ చేయగా పాఠశాల ప్రాంగణంలో రెండు సెంట్రల్ లైటింగ్, మరొక చేతిపంపు ఏర్పాటు చేయాలని విద్యార్థులు తన దష్టికి తీసుకువచ్చారని, తమ ద్వారా ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సుభద్ర దేవికి వివరించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ జాయింట్ డైరెక్టర్ బి.నవీన్ కుమార్, తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, ఎంపీఓ రంజిత్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.